

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 81 | ది.25-5-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు ప్రమాదం విచారకరం : సీఎం చంద్రబాబు

**అమరావతి,మే 24 (వార్తాప్రభ) :** కడప జిల్లా, గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులో జరిగిన ప్రమాదం విచారకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కారును లారీ ఢీకొన్న ఘటనలో బద్వేలు మండలం, చింతపూతాయపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, శిరీష, హర్షిణి, హృతికేష్ రెడ్డి మృత్యువాత పడటం అత్యంత బాధాకరం అన్నారు. ప్రమాదంలో 8, 10 ఏళ్ల చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపిన సీఎం...బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబును చూసి నేర్చుకోండి ప్రధాని మోడీ ఫిదా..!




**న్యూఢిల్లీ, మే 24 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పరస్పరం ప్రశంసలు కురిపించుకుంటున్న ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు ఇవాళ మరోసారి దాన్ని రిపీట్ చేశారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ భేటీ ఇందుకు వేదికైంది. ఇందులో చంద్రబాబు చేసిన ప్రజెంటేషన్ ప్రధాని మోడీని మంత్ర ముగ్ధుడిని చేసింది. దీంతో ఆయన ఈ భేటీకి హాజరైన ఇతర రాష్ట్రాలను చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలంటూ సూచించారు. ఇవాళ ఢిల్లీలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న నీతి ఆయోగ్ భేటీకి ఏపీ సీఎం హెూదాలో చంద్రబాబు హాజరు కాగా.. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇందులో వికసిత్ భారత్ కు సంబంధించి రాష్ట్రాలు తమ సూచనలు, సలహాలను పంచుకుంటున్నారు. ఇదే క్రమంలో సీఎం చంద్రబాబు కూడా తన వంతుగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏపీలో తాను అమలు చేస్తున్న "పీ4" కార్యక్రమంతో పాటు ఎన్డీయే ప్రభుత్వాల ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి అంశాలను కూడా చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్రం సహకారం కోరారు. ఈ భేటీలో వికసిత్ భారత్ సాకారంలో భాగంగా ఏపీకి సహకరించాలని ప్రధాని మోడీకి చంద్రబాబు విన్నవించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా నాలుగు జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే మోడల్ ను అమరావతి, కర్నూలు, తిరుపతికి కూడా విస్తరించేలా కేంద్రం సాయం చేయాలన్నారు. డిజిటల్ పాలనను అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ పాస్ బుక్ కూడా ఇస్తామన్నారు. అనంతరం చంద్రబాబు ప్రజెంటేషన్ ను పూర్తిగా విన్న ప్రధాని మోడీ.. కీలక వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ కోసం చంద్రబాబు ఇచ్చిన సూచనల్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. చంద్రబాబు ఇచ్చిన సూచనల్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించాలని ప్రదాని మోడీ సూచించారు. చంద్రబాబు సూచనలు వికసిత్ భారత్ కు ఉపయోగపడేలా ఉన్నాయని కితాబిచ్చారు. ప్రధాని మోడీతో పాటు ఈ భేటీకి హాజరైన ఇతర వక్తలు కూడా చంద్రబాబు సూచనల్ని స్వాగతించారు.

## ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం**

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు వెంటనే అనుమతించాలని విజ్ఞప్తి
- రీజినల్ రింగురోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలకు ఏకకాలంలో ఆమోదం తెలపాలని కోరిక
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్రమే భరిస్తుందని వెల్లడి





**న్యూఢిల్లీ,మే 24 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ఆయన ప్రధానికి వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. సమావేశంలో భాగంగా హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు సంబంధించిన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రధానిని అభ్యర్థించారు. ఈ విషయంలో పట్టణాభివృద్ధి శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వ్యూహాత్మకమైన రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన భూసేకరణ ఖర్చులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను నిర్మించే ప్రతిపాదనకు కేంద్రం సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో వాణిజ్య, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా హైదరాబాద్ సమీపంలో ఒక డ్రై పోర్టును ఏర్పాటు చేయాలనే ఆలోచనను కూడా ఆయన ప్రధాని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మార్గంతో పాటు గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రిటర్న్ గిఫ్ట్ తప్పదు

### టాలీవుడ్ కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్

- ఏపీ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలకు కృతజ్ఞత లేదని పవన్ కల్యాణ్ ఆవేదన
- ముఖ్యమంత్రిని కలవకపోవడంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి
- గత ప్రభుత్వ వేధింపులు మరిచారంటూ చురకలు
- వ్యక్తిగత టికెట్ ధరల వినతులు ఇక కుదరవని స్పష్టీకరణ



**గుంటూరు,మే 24 (వార్తాప్రభ) :** తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దల వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా కనీసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు కూడా సినీ ప్రముఖులు ముందుకు రాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సినీ రంగాన్ని, అగ్ర నటులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేసిందో అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వ్యక్తులను కాకుండా, పరిశ్రమ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో ఉంచుకుంటుందని స్పష్టం చేశారు. సినీ పరిశ్రమ నుంచి అందిన ఈ 'రిటర్న్ గిఫ్ట్'ను తగిన రీతిలోనే స్వీకరిస్తానని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే జూన్ 1 నుంచి థియేటర్లు మూసివేస్తామంటూ ఇటీవల ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు చేసిన హెచ్చరికలు, ఆ తర్వాత ఫిల్మ్ ఛాంబర్లో జరిగిన చర్చల అనంతరం అలాంటిదేమీ లేదని ప్రకటించిన పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**గత ప్రభుత్వ ఇబ్బందులు మర్చిపోయారా? :** ఆంధ్రప్రదేశ్లో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, తెలుగు సినీ రంగంలోని వారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారి కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సమయంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ కలిసి రావాలి అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించిందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా?" అని ప్రశ్నించారు.

**ఇకపై వ్యక్తిగత విజ్ఞప్తులు కుదరవు :** "ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు 'అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు' అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్టు తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా" అని స్పష్టం చేశారు.

**థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలపై ఆరా :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత శాఖలతో సమీక్షించారు. సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అధికంగా ఉండటం, తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడం వంటి అంశాలపై ప్రేక్షకుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై దృష్టి సారించారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లోని మల్టీప్లెక్స్ నిర్వహణ, టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సినిమా రంగంలోని 24 విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నట్లు సమాచారం.

## అప్పుడు "ఈడీ" అపవిత్రం... ఇప్పుడు పవిత్రమా...?

- పదేళ్లు దెయ్యంలా తెలంగాణను పట్టి పీడించారు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు
- ఆ చేదు జ్ఞాపకాలను ప్రజలు ఇప్పుడిప్పుడే మరిచిపోతున్నారు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాపై దుష్ప్రచారం
- బీజేపీతో చేసుకున్న చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ పై విమర్శలు
- తీరు మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు హితవు



**హైదరాబాద్,మే 24 (వార్తాప్రభ) :** అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా..? అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థ గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా ? అనిఎద్దేవా చేశారు. ఆధారాల్లేకుండా అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

**ఆ చీకటి ఒప్పందమేంటి..?** "ఈడీ"ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ఇలాంటి తరుణంలో ఆధారాల్లేకుండా%ొ% రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు.

**ఆ కనీస అవగాహన లేదా..?** జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

## కవిత లేఖపై కేటీఆర్ దిమ్మతిరిగే కౌంటర్...!



**హైదరాబాద్,మే 24 (వార్తాప్రభ) :** మాజీ సీఎం, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కు కవిత రాసిన లేఖ బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా కవిత చేసిన వ్యాఖ్యల పైన, కవిత లేఖ పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయవచ్చని వెల్లడించారు.

**ప్రతీపార్టీలో కోవర్టులు ఉంటారు: కేటీఆర్..** అంతర్గత విషయాలు అంతర్గతంగా మాట్లాడుతూ ఉంటేనే మంచిదని పేర్కొన్నారు. ప్రతీ పార్టీలో కోవర్టులు ఉంటారని సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయట పడతారని ఆయన తెలిపారు.ఇక ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై విరుచుకుపడిన ఆయన అధిష్టానానికి డబ్బులు ఇస్తూ రేవంత్ రెడ్డి సీఎం పదవిని కాపాడుకుంటున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

**రేవంత్ మాటల సీఎం కాదు, మూటల సీఎం..** రేవంత్ రెడ్డి మాటల సీఎం కాదని, మూటల సీఎం అంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి దోచి పెడుతున్నాడని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటీఎం గా మారిందన్నారు. బిల్డర్ లతో దందాలు.. ఢిల్లీ పెద్దలకు చందాలు.. బీఆర్ఎస్ పై నిందలు అన్న చందంగా నడుస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈడీ చార్జ్ షీట్ లో రేవంత్ పేరు.. రాజీనామా చెయ్..** పీసీసీ చీఫ్ పదవి కోసం 50 కోట్లు చెల్లించాలని ఢిల్లీకి మూటలు మోసి పదవులు కొనుక్కున్నాడు అని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి గతంలోనే ఆరోపించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఢిల్లీలో ఇద్దరు బాస్ లు ఉన్నారని ఒకరు రాహుల్ గాంధీ కాగా మరొకరు మోడీ అంటూ పేర్కొన్నారు. ఈడీ చార్జిషీట్లో రేవంత్ రెడ్డి పేరు ఉందని, రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం - నలుగురు మృతి

- లారీ, కారు ఢీకొని అక్కడికక్కడే నలుగురు మృతి
- సి.కె.దిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ వద్ద ప్రమాదం

**కడప,మే 24 (వార్తాప్రభ) :** కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్లో ప్రమాదకరమైన మలుపు వద్ద కారుపైకి దూసుకొచ్చిన అధికలోడు లారీ ఢీకొనడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు.

**నుజ్జునుజ్జు అయిన కారు:** కడప జిల్లా సీకే దిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుంచి కడప జిల్లా బద్వేలు ప్రాంతానికి ఓ ఫంక్షన్లో పాల్గొనడానికి వస్తున్న కుటుంబం ప్రమాదానికి గురైంది. గువ్వలచెరువు ఘాట్లో ప్రమాదకరమైన నాలుగో మలుపు వద్ద రాయచోటి వైపు నుంచి వస్తున్న కారు మలుపు తీసుకుని కిందికి దిగే క్రమంలో వెనక నుంచి వస్తున్న అధికలోడు లారీ ఢీకొట్టింది. మలుపు వద్ద వేగాన్ని నియంత్రించుకోలేని లారీ డ్రైవర్, ముందు వెళ్తున్న కారుపైకి దూసుకెళ్లాడు. దీంతో కారుపైన అధికలోడు ఉన్న లారీ నిలబడి పోయింది. కారంతా నుజ్జునుజ్జు అయ్యింది.

### దేవదాయ ధర్మదాయ శాఖ
### శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవస్థానము
**గూడూరు గ్రామము, గూడూడు మండలం, కృష్ణాజిల్లా.**

**ముందస్తు నగదు కౌలునకు టెండరు - కం-బహిరంగ వేలంపాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గూడూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సర్వ స్వాధీన హక్కు భుక్తములు కలిగినటువంటి గూడూరు మండలం, ముక్కొల్లు గ్రామము మరియు ముక్కొల్లు నాగవరం గ్రామముల గల ఈ క్రింద ఉదహరించిన మాగాణి భూములకు మూడు సంవత్సరముల కాలపరిమితి అనగా 2025 - 2026 నుండి 2027-2028 వరకు ది. 27-05-2025 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలకు ముక్కొల్లు గ్రామములో గల శ్రీ మహంకాళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద మచిలీపట్నం దేవదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ గారి పర్యవేక్షణలో సదరు గ్రామస్థుల సమక్షములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించబడును. కావున సదరు బహిరంగ కౌలు వేలంపాట నందు పాల్గొనదలచిన వారు నిర్ణయించబడిన ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

| వ. నెం. | గ్రామం | సర్వే నెం. | విస్తీర్ణం | ధరావత్తు మొత్తం | కాలపరిమితి |
|---|---|---|---|---|---|
| 1. | ముక్కొల్లు | 245 | 8.96 | రు.2,000/- | 2025-26 నుండి 2027-28 వరకు (3 సంవత్సరములు) |
| 2. | ముక్కొల్లు నాగవరం | 49/1 టు 49/5 | 14.33 | రు.2,000/- | |

గూడూరు
ది.12-05-2025

ఇట్లు :
తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు, M.Com.,
కార్యనిర్వహణాధికారి
సెల్ : 9848571477

### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, గాయత్రీనగర్, 1వ లైన్, వివిఎన్ మాల్, డోరు నెం.59-13-34/1ఎ కాపురస్తురాలు వల్లూరు శివనాథ్ గారి భార్య వల్లూరు కవితానాథ్ అను నేను ది.13-05-2025వ తేదీన ఇంటి వద్ద నుండి సూర్యారావుపేట కోర్టుల వద్ద జిరాక్సు సెంటర్‌కు వచ్చియుండగా నా బండికి తగిలించి ఉన్న సంచిలో చెన్నైలో ది.01-09-2022న జారీచేసిన పాస్‌పోర్టు నెం.డబ్ల్యు4687749 మరియు కొన్ని కాగితములు పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకినను కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాస్‌పోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9849068153

## 40 వేల మంది ప్రతినిధులకు 'సీమ' రుచుల వంటకాలు




**కడప,మే 24 (వార్తాప్రభ) :** కడపలో టీడీపీ మహానాడు నిర్వహణకు గడువు సమీపిస్తోంది. పార్టీ సీనియర్లు, మంత్రులు నగరంలో మకాం వేశారు. రోజుకు 40 వేల మందికి 22 రకాలతో అల్పాహారం, శాఖాహార భోజనాలు వడ్డించనున్నారు. దీనికోసం పాకశాస్త్ర నిపుణుల సారధ్యంలో దాదాపు 1,500 మంది వంటవాళ్లు రంగంలోకి దిగనున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతినిధులకు నగరంతో పాటు శివారు, సమీప పట్టణాల్లో కూడా వసతి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు కడపకు సమీపంలో కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం చెర్లోపల్లి-పబ్బాపురం గ్రామాల మధ్య 250 ఎకరాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు, పార్టీ కార్యవర్గ సభ్యులు కూర్చునే వేదికతో పాటు ప్రతినిధుల కోసం కలిపి ఒక షెడ్ ఏర్పాటు చేశారు. అల్పాహారం, భోజనం, విశ్రాంతి, మంచినీరు, వైద్య బృందాలకు ప్రాంగణంలోని వేరువేరుగా ప్రత్యేక వసతులతో ఏర్పాటు చేస్తున్నారు. రాయలసీమలో ప్రధానంగా కడప జిల్లా ప్రతిపక్ష నేత, మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన కుటుంబానికి అడ్డగా ఉంది. ఇలాంటి కేంద్రంలో మహానాడు నిర్వహించడం ద్వారా గట్టి సవాల్ విసరడానికి టిడిపి చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది.కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులురెడ్డి ఏమన్నారంటే.."కడపలో మూడు రోజుల మహానాడుకు ఏర్పాట్లు చేశాం. మొదటి రోజు 40 వేల మంది అతిథులు హాజరవుతారు" అని శ్రీనివాసులు రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చే ప్రతినిధుల కోసం ఏర్పాట్లు చేశామని

- 7లో

## కృత్తివెన్నులో రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు...



**కృత్తివెన్ను,మే 24 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నాడు రేషన్ డీలర్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలానికి చెందిన మొత్తం 34 మంది రేషన్ డీలర్లు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. జూన్ మొదటి నుంచి రేషన్ దుకాణాల వద్ద నిత్యవసర వస్తువుల పంపిణీ ప్రారంభం కానున్న నేపథ్యంలో డీలర్లకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల తహసీల్దారు సోమేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ శశి కుమార్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## కృత్తివెన్ను మండలంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు..




**కృత్తివెన్ను,మే 24 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కొమల్లపూడి పాటిమీద ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి చైత్రమాసంలో జరిగే శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు శ్రీ పోలేరమ్మ భక్త బృందం వారి ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా జరుగుతున్నవి. గ్రామస్తులకు ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన చరిత్ర గల శ్రీ పోలేరమ్మ జాతర ఈనెల 21/05/2025 నుండి 25/05/2025 వరకు జరుగును. శ్రీ పోలేరమ్మ భక్త బృందం కమిటీ వారు స్థల పురాణం గురించి మాట్లాడుతూ పూర్వం ఎక్కడో భూగర్భంలో ఉన్న పోలేరమ్మ కి పసుపు కుంకుమలు నోచుకోక 11 సంవత్సరముల ఒక బాలుడు పై వచ్చి గ్రామం సుభిక్షంగా ఉండాలంటే భక్తులకు తమ కోర్కెలు తీర్చాలంటే నాకు గుడి నిర్మించి తొమ్మిది బిందెలతో నీళ్లు జలాభిషేకం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన ఎడల మీరు కోరిన కోరికలు తీర్చగలదానని శ్రీ పోలేరమ్మ బాలుడు నోట పలికించనని వారు తెలియజేశారు. అప్పటినుండి పెడన నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల గ్రామస్తులే కాకుండా ఇతర జిల్లాల నుండి, పొరుగు రాష్ట్రాలనుండి ప్రతి శుక్రవారం కొమల్లపూడి పాటిమీద గల శ్రీ పోలేరమ్మను భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి శుక్రవారం భక్తులు పక్కనే ఉన్న కొలను లో తొమ్మిది బిందెల నీళ్లు జలాభిషేకం చేసి తమ కోర్కెలు కోరిన యెడల మరలా వచ్చే శుక్రవారం నాటికి కోర్కెలు నెరవేరునని భక్తుల విశ్వాసం.

## కల్వర్టు ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు,మే 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని చెరువు కట్ట వద్ద గల కల్వర్టు గత సంవత్సరం సెప్టెంబర్ లో వరదలకి పూర్తిగా ధ్వంసం అవ్వగా పెనుగంచిప్రోలు- విజయవాడ రాకపోకలు నిలిచి పోయాయి.దానితో ఆసమయంలో తాత్కాలిక మరమ్మతులు చేశారు. శాశ్వత పరిష్కారం కోసం మండల తెలుగుదేశం అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువెళ్లగా, ఎంపీ కేశినేని,చిన్ని ద్వారా 82 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. వల్లభనేని కన్స్ట్రక్షన్స్ పనులను శరవేగంగా పూర్తి చేసి మే 24 తేదీన శనివారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేశ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడు తూ రాష్ట్రం లో మహాకూటమి ప్రభుత్వం సంక్షేమము, అభివృద్ధి కీ సమ ప్రాధాన్యత నిస్తూ గ్రామాల రూపు రేఖలను మార్చే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సకాలంలో కల్వర్టు ను పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడం తో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య, జెడపిటిసి ఊట్ల నాగమణి,నూతలపాటి చెన్నకేశవరావు,మాజీ ఎంపిపి వేగినేటి గోపాలకృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణ మూర్తి, నాయకులు చుంచు. రమేష్ బాబు,వెల్ది శ్రీనివాసరరావు, అశోక్,మాది నేని,వెంకట్రావు,మాజీ సర్పంచ్. జిల్లేపల్లి. సుదీర్ బాబు, కొత్తపల్లి సతీష్ కు మార్,కర్ల. నాగేశ్వర రావు.గింజుపల్లి. గోపినాద్,నల్లపునేని, కొండ, పూర్ణ చంద్రరావు మాదినేని. శివా. బీసీ నాయకులు,కొలిపాక. బ్రాహ్మం, నాగేశ్వర రావు, చిరంజీవి, లగడపాటి, ప్రవీణ్,నల్లమోలు. రాం ప్రసాద్,మరియు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు, తిరుపతమ్మ వారి దేవస్థానం ఈ.ఈ. రమాదేవి, ఆలయ సిబ్బంది, ఆర్ అండ్ బి, డిఇ, పరుశు రాముడు, ఏ ఈ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



**తిరువూరు సెక్టార్- 2 సబ్ ఇన్స్పెక్టర్గా నేడు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టిన గార్లపాటి వెంకటేశ్వరరావు.. ఈ సందర్భంగా ఎస్సై- 1 కేవిజివి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.**

–తిరువూరు,మే 24 (వార్తాప్రభ) :

# కృత్రిమ అవయవాలతో విభిన్న ప్రతిభావంతుల్లో మానసిక ధైర్యం

**● ఎన్టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, మే 24 (వార్తాప్రభ) :** ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే శక్తి చేకూరుతుందని.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా. బసవేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ చదువుతో ఉద్యోగ కల్పన మన కె.వి.ఆర్ ట్రెండ్



**విస్సన్నపేట,మే 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విద్యారంగ సేవలలో 18వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో కె వి ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాలలో అందరి ఆశీస్సులతో ప్రారంభించనున్నట్లు కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ కె వెంకటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలిపారు. గ్రామ గ్రామాన విద్యార్థుల కుటుంబాలను కలిసి చదువుతోపాటు ఉద్యోగం సాధించేందుకు తాము వేస్తున్నా అడుగులను తెలియజేస్తున్నామన్నారు .బడుగు బలహీన వర్గాల వారు అతి తక్కువ సమయంలో ఉద్యోగంతో జీవితంలో స్థిరపడాలని తాము కన్న కలలు సహకారం చేసుకునేందుకు ఇంటర్ విద్యతోపాటు ఒకేషనల్ కోర్సులను తమ కళాశాలలో అందిస్తున్నామని ఆయన చెప్పారు. డైరింగ్ వెటర్నరీ అసిస్టెంట్ అగ్రికల్చర్ కోర్స్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ నర్సింగ్ సర్వేయర్ ఫిజియోథెరపీ తదితర కోర్సులను చదువుకుంటూనే మరోవైపు ఉద్యోగాలు సాధించేందుకు ప్రతివారం రెండు రోజులు కోచింగ్ ఇవ్వబడునని కె.వి.ఆర్ అన్నారు. ఉన్నత చదువులతో పాటు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొందేందుకు సంపూర్ణ శిక్షణ ఇస్తూ కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల వారధి కానున్నదని చెప్పారు. పదవ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులు రెండు సంవత్సరాల కాల పరిధిలో అడ్మిషన్ తీసుకొని అతి తక్కువ ఫీజులతో ఉచిత హాస్టల్ వసతి ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వ పరంగా పొందే రాయితీలతో విద్యార్థి దశ నుండే వారి జీవితాలను బంగారు బాటలో పయనించే విధంగా అడుగులు వేయవచ్చన్నారు. పోటీ పరీక్షలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా కళాశాల చదువుతోపాటు మరోవైపు గెస్ట్ ఫ్యాకల్టీలసే క్లాసులు నిర్వహిస్తూ సంబంధిత పోటీ పరీక్షలకు వారి అర్హతను బట్టి మోడల్ పేపర్లు ఎగ్జామినేషన్స్ మోటివేషన్ క్లాసులు నిర్వహించేందుకు విజయవాడ అవనిగడ్డ కాకినాడ హైదరాబాద్ మొదలగు నగరాల నుండి అపార అనుభవం కలిగిన ఫ్యాకల్టీల చేత బోధనా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. 2008వ సంవత్సరంలో కె.వి.ఆర్ కోచింగ్ సెంటర్ ని ప్రారంభించి టిటిసి, టెట్, డీఎస్సీ ,కానిస్టేబుల్, సచివాలయం పోస్టులు ఏఎన్ఎం పంచాయతీ సెక్రెటరీ మహిళా పోలీస్ వెటర్నరీ అగ్రికల్చర్ తదితర పోస్టులకు తమ సెంటర్ నందు కోచింగ్ పొందిన వారు 200 మంది విద్యార్థులు తమ కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొంది బంగారు బాటలు వేసుకున్నారు అన్నారు. కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలిచి భరోసా ఇస్తున్న ఉపాధ్యాయ బృందానికి పూర్వ విద్యార్థులకు శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు స్నేహితులకు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. చదువుకునే సమయంలోనే పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. 20 25- 20 26 విద్యా సంవత్సరంలో ప్రారంభమయ్యే కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ఎదుగుదలకు ప్రతి ఒక్కరు ఆశీస్సులు అందించాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుతున్నానని ఆయన వినమ్రతతో చెప్పారు. విస్సన్నపేట రెడ్డిగూడెం ఏ కొండూరు తిరువూరు గంపలగూడెం చాట్రాయి మైలవరం శివాపురం తెలంగాణ బోర్డర్ మండలాల నుండి కూడా ఇంటర్మీడియట్ చదువుతో పాటు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి టీచింగ్ మరియు ఉద్యోగాలకు అనుభోగ్యుల చేత కోచింగ్ కాన్సెప్ట్ పట్ల ఆకర్షితులై లక్ష్యసాధనకు ముందుకు వస్తున్నారన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటు చేయాలి

**- కె.వి.పి.ఎస్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి**



**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** దూర విద్యలో వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే ఈ విశ్వవిద్యాలయాన్ని ఏపీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మాల్యాద్రి ప్రభుత్వానికి సూచించారు. 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. మొదటిసారి నాగార్జునసాగర్ లో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తర్వాత ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో స్థలం కేటాయించి విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపును తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యా సేవలు అందిస్తుంది. రాష్ట్ర విభజన అయిన తర్వాత పదేళ్లు కూడా పూర్తయిన నేపథ్యంలో విభజన చట్టంలో ఉన్న అంశాలు ప్రకారం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి హైదరాబాదులో ఉన్న విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం లేదు. దీనివల్ల 35 నుంచి 40 వేల మంది విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో 76 సెంటర్లలో వివిధ కోర్సుల్లో విద్యా బోధన చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది శుభ సూచకం .అయితే ఈ విశ్వవిద్యాలయాన్ని విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేయాలని ఆంద్ర మాల్యాద్రి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు విశ్వవిద్యాలయానికి రావాలన్న విజయవాడ ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఆ స్మృతి వనంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయటం అక్కడ కావలసిన సదుపాయాలను కల్పించడం ద్వారా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కార్యకలాపాలను అంబేద్కర్ స్మృతి వనం నుంచి కొనసాగించవచ్చని ఆయన సూచించారు. దీనివల్ల అంబేద్కర్ కు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గౌరవం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కార్యకలాపాలను ఓఎస్డిగా ఉన్న డాక్టర్ వెలగా జోషి అమరావతి నుంచి పర్యవేక్షణ చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలావీరాంజనేయ స్వామి లకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ మాల్యాద్రి ప్రత్యేకంగా లేఖలు రాయడం జరుగుతుంది..

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- ఏలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.వి. నాగ ప్రభు కుమార్,**





**తాడేపల్లి గూడెం,మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటు సారాయి నిర్మూలన కార్యక్రమం నవోదయం 2.0లో భాగంగా తాడేపల్లిగూడెంలోని దీక్ష డి-అడిక్షన్, డ్రగ్ రీహాబిలిటేషన్ సెంటర్లో మద్యం, మత్తు పదార్థాల వ్యసనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ చడలవాడ నాగరాణి ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత మార్గదర్శనంలో దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది.నాగ ప్రభు కుమార్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉండి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యసన విముక్త సమాజ నిర్మాణానికి కృషి చేస్తోందన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి (భీమవరం) డాక్టర్ ఆర్.ఎస్. కుమరేశన్ మాట్లాడుతూ, దీక్ష రీహాబిలిటేషన్ సెంటర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, మత్తుకు బానిసైన వారిని గుర్తించి ఇలాంటి కేంద్రాల్లో చికిత్సకు పంపించాలని సూచించారు. కార్యక్రమానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కేంద్రానికి అవసరమైన సహకారం అందించాల్సిందిగా స్థానిక ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఆర్.వి. ప్రసాద్ రెడ్డి, మాట్లాడుతూ సమాజ హితం కోసం ఇలాంటి సేవా సంస్థలకు అందరూ సహకరించాలని సూచించారు. ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఉచితంగా నిర్వహిస్తున్న దీక్ష కేంద్రం సేవలు ఎంతో మానవీయంగా ఉన్నాయని కొనియాడారు. కేంద్రంలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జి. మురళీమోహన్ రావు, ఆర్. దొరబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఐ - రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సభ్యుడిగా వికాష్ నియామకం



**కాకినాడ,మే 24 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్, యువ సామాజిక కార్యకర్త మద్దా వికాష్ ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సిఐ) – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సభ్యుడిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నియమి ంచింది. ఈ గౌరవనీయమైన బాధ్యతను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహార, ప్రజా వితరణ మంత్రిత్వ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. సామాజిక సేవ పట్ల నిబద్ధత,యువతలో చైతన్యం, ప్రజల్లో అవగాహన కలిగించడంలో వికాష్ ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు ఈ పదవికి అర్హతను చాటాయి.ఈ సందర్భంగా వికాష్ మాట్లాడుతూ తనకు సహకరించిన రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు ,బాయిలర్లు శాఖల మంత్రి వాసం శెట్టి శు భాష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఎస్ ఎల్ సిసి ఆధ్వర్యంలో సభ్యుడిగా తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని, ధాన్యం సేకరణ, నాణ్యత నియంత్రణలో పారదర్శకత కోసం కృషి చేస్తానని,ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని,నిల్వ నష్టాలను తగ్గించి, ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తానని వికాష్ స్పష్టం చేశారు. ఎస్ ఎల్ సిసి కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయానికి, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి,పౌరుల సంక్షేమానికి మార్గదర్శక వేదికగా నిలుస్తోందని తెలియజేసారు.

## ఆధార్ తో ఖాతాలను అనుసంధానం చేసుకోవాలి

**- పోస్టల్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్**



**కాకినాడ,మే 24 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఖాతాదారులు ఆధార్ తో బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని, ఈ మేరకు ప్రభుత్వం ఏపీ తపాలా శాఖకు లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేసినట్టు కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ ఆర్. నవీన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేయడానికి వారి ఖాతాను ఎన్పీసీఐ విధానం కింద ఆధార్తో అనుసంధానం చేసుకోవల్సి వుంటుందన్నారు. రాష్ట్రంలో సుమారు 51లక్షల మంది బ్యాంకు ఖాతాలు సీడింగ్ లేని కారణంగా తమశాఖ ఆధ్వర్యంలో గత ఏడాది స్పెషల్. డ్రైవ్ నిర్వహించారన్నారు. తపాలాశాఖ, సచివాలయం సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5లోగా ఆధార్ సీడింగ్ పాటు ఎన్పీసీఐ లింకేజీ ఖాతాలను తెరవడంతోపాటు, ఖాతాల్లేనివారికి నూతన పోస్టల్ బ్యాంకింగ్ ఖాతాలు తెరవనున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ తెలిపారు. ఇలా ఆధార్ సీడింగ్ చేసిన పోస్టల్ సేవింగ్స్ ఖాతాల పథకాల నగదు ఏ పోస్టాఫీసులో తీసుకోవచ్చన్నారు. వీటితోపాటు నెఫ్ట్, ఫోన్ పే, గూగుల్ పే తదితర యాప్ లకు లింకేజీ చేసుకునే నదుపాయం వర్తిస్తుందని, ఈ అవకాసాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం రండి కలసి పనిచేద్దాం..


**● అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం**

**-ఎం ఎల్ ఏ కొలికపూడి శ్రీనివాసరావు**



**తిరువూరు,మే 24 (వార్తాప్రభ) :** ప్రెస్ మీట్ నిర్వహించిన కొలికపూడి వైసీపీ తిరువూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలగట్ల స్వామిదాస్ గత మూడురోజుల కిందట నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఏం ఎల్ ఏ కొలికపూడి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత నాలుగు సంవత్సరాలలో నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో.. గత సంవత్సరకాలం నేను చేసిన అభివృద్ధి ఏంటో చూపించుకుందాం ఓపెన్ డిబేట్ పెట్టండి నిరూపిస్తాను అన్నారు. అరాచకం సృష్టించేది టీడీపీ ప్రభుత్వం కాదని, వైసీపీ ఏ అని, మొన్న జరగాల్సిన మున్సిపాలిటీ ఎన్నికల రోజున మీ వైపు మెజారిటీ ఉంచుకుని 11:00 గంటలకు ఎలక్షన్ కి ఎందుకు రాలేదు అని ప్రశ్నించారు. వైసీపీ మీద అసహనం ఉన్న కౌన్సిలర్లు కొంతమంది టీడీపీ లో చేరడానికి ప్రయత్నిస్తే వారిని బందించి బెంగళూరు తీసుకెళ్ళింది నీవు కాదా..? ఒక వైసీపీ కౌన్సిలర్ ని మీ ఒట్లో నిర్భందించి ఇంటికి తాళం వేసి విజయవాడ వెళ్ళింది నీవు కాదా..? ఎవరిది ఆరాచకం..? ఒకానొక సందర్భంలో మందు తాగి ఒక కార్యకర్తను కార్ తో గుద్ది చంపింది నీవుకాదా..? అని ముప్పై సంవత్సరాల రాజకీయ చరిత్రలో తిరు వూరు కి నీవు చేసిన అభివృద్ధి చూపించమని ఏద్దేవా చేసారు. అభివృద్ధి కోసం మీరు సలహా ఇవ్వండి సంతోషంగా స్వీకరిస్తాం..తిరువూరు అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం..! కేవలం నా మీద అరవడం కోసం కేకలు వేయడం కోసం మాత్రమే ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు, పనికొచ్చే వాటికోసం నియోజక వర్గ సమస్యలను గురించి వివరించడం కోసం ప్రెస్ మీట్ లు పెట్టమని కొలికపూడి అన్నారు.

## మాజీ కౌన్సిలర్ వేల్పులను పరామర్శించిన బూరగడ్డ..



**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక రైలు పేటలో గుడి వాడ సీనియర్ దళిత నాయకులు, మాజీ కౌన్సిలర్, వేల్పుల నాగబాబు ను గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పరామర్శించారు. అనారోగ్య సమస్యతో బాధపడతూ వారి కుడికాలు తొలిగించటంతో వారిని పరామర్శించి వారికి జనసేన పార్టీ అన్ని విధాలుగా మరియు ప్రభుత్వం పరంగా అండగా ఉంటాము అని భరోసాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపుకై అందరూ కలిసికట్టుగా పని చేయాలి

● బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**పేట్ బషీరాబాద్ మే 24 (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "వృత్యంతర శిక్షణ" కార్యక్రమానికి శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అవసరమైన విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా తాము, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ...



**కూకట్ పల్లి,మే 24(వార్తాప్రభ):** తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు,సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి,కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు,తేళ్ల హరికృష్ణ,దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి రైల్వే స్టేషన్లో మోక్ డ్రిల్





**మల్కాజిగిరి: మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**మల్కాజిగిరి రైల్వే స్టేషన్లో ప్రయాణికుల భద్రత చర్యల్లో భాగంగా మల్కాజిగిరి రైల్వే పోలీస్ సిబ్బంది, మల్కాజి గిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి సంయుక్తంగా శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులు ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వారికీ వివరించి, తర్వాత అజంతా, విశాఖపట్నం ఎక్స్ప్రెస్ ట్రైన్స్ లోని ప్రయాణికుల సామానులు అన్నిటిని మెటల్ డిటెక్టర్స్ , ఆర్ పీ ఎఫ్ జాగిలంతో తనిఖీ చేశారు. ఈ కార్యక్రములో మల్కాజిగిరి ఏ సీ పీ చక్రపాణి, సీ ఐ సత్యనారాయణ, ఎస్ ఐ గణేష్ బాబు ,మల్కాజిగిరి రైల్వే ఎం. సంజీవ రావు , ఎం. రాజు , దీప్తి , మల్కాజిగిరి ట్రాఫిక్ ఎస్ ఐ కే. వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యమాన్ని ట్రావెల్లర్స్ అసోసియేషన్ సభ్యులు నూర్, భరద్వాజ్, సుబ్రహ్మణ్యం, రావు వీక్షించారు.



## ప్రతి కాలనీ నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం.

**శాసనసభ్యులు అరికపూడి గాంధీ గాంధీ**



**శేరిలింగంపల్లి,మే 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 6.74 కోట్ల తో చేపడుతున్న మంచినీటి పైప్ లైన్ పనులకు మరియు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.మొదటగా నల్లగండ్ల హుడా కాలనీ నుంచి హిమ సాయి టవర్స్ వరకు రూ.1కోటి .85 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు,రంగారెడ్డి కాలనీ ,టిఎన్జీవోస్ కాలనీ ఫేజ్ 1 %ఁ% 2,లో రూ.4 కోట్ల 89 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతీ బస్తీ,కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,భూగర్భ డ్రైనేజి పైప్ లైన్,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతీ కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం నరేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు,టిఎన్జీవోస్ కాలనీఫేజ్1 , 2 ,రంగారెడ్డి కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ భరోసా

● తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యా యత్నం ● అండగా నిలిచిన స్వచ్ఛంద సంస్థ
● దాతలు ముందుకు రావాలని విన్నపం



**హైదరాబాద్, మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**భర్త వెన్నుముకకు తీవ్ర గాయమై.. పనిచేయలేకపోతున్నాడు. భార్యకు ఒకటే కిడ్నీ ఉండి, అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. కుమారుడికి సైతం రెండు సర్జరీలు జరిగాయి. ఇలా.. సమస్యల వలయంలో చిక్కుకుపోవడంతో, ఆత్మహత్యనే దిక్కు అనుకున్న కుటుంబాన్ని ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆదుకుంది. బతకలేమని పరిస్థితి నుంచి వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. సంతోష్, ప్రియాంక అనే దంపతులు కొద్ది రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు వేధిస్తుండటంతో, బంధువులు సైతం పట్టించులేని పరిస్థితి. గత మూడు నెలలుగా ఇంటి అద్దె, కరెంట్ బిల్లు కూడా చెల్లిద్దామన్న డబ్బులు లేకపోవడంతో ఆత్మహత్యాయత్నం చేద్దామని భావించారు. ఈ విషయం, ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులకు తెలియడంతో హుటాహుటిన ఆ కుటుంబం వద్దకు వెళ్లారు. సంస్థ తరపున చెక్కు అందజేసి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతేగాకుండా, జీవనోపాధి కోసం ఏదైనా చిరు వ్యాపారం పెట్టించేలా చూస్తామని భరోసానిచ్చారు. దాతలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి, బాధిత కుటుంబాన్ని పెద్ద మనసుతో ఆదుకునేందుకు చేతులు కలపాలని ట్రూ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల కార్తిక్ యాదవ్, ట్రెజరర్ కంది లోకేష్ , సభ్యులు మొత్త రాజేంద్రప్రసాద్, సాయి, నాని పాల్గొన్నారు.సహాయం చేయాలనుకున్న వారు ఫోన్ పే / గూగుల్ పే9640317586(కె.ప్రియాంక) ద్వారా సహకారం అందించవచ్చు.

## బాక్సింగ్ గ్లోవ్స్ అందజేత!!

● బాక్సింగ్ ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది ● ఆత్మవిశ్వాసాన్ని పెంచి కోపాన్ని నియంత్రిస్తుంది ● వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ అధ్యక్షులు గౌతమ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**బాక్సింగ్ ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది అని గౌతమ్ వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ అండ్ లేడీస్ జిమ్ అధ్యక్షులు గౌతమ్ అన్నారు. ఈ మేరకు శనివారం అకాడమీ ఆధ్వర్యంలో బాక్సింగ్ క్రీడాకారులకు బాక్సింగ్ గ్లోవ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ...... బాక్సింగ్ క్రీడా ఆత్మవిశ్వాసాన్ని పెంచి కోపాన్ని నియంత్రిస్తుంది అని తెలిపారు. మనస్సు మరియు శరీరం మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తుంది అని అన్నారు. బాక్సింగ్ యువతకు క్రమశిక్షణ, బలం మరియు ఓర్పు శిక్షణ మరియు సానుకూల ధృవీకరణ ద్వారా ఆత్మవిశ్వాసం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది అని తెలిపారు. ప్రతి ఏటా అకాడమీ ద్వారా ఎంతో మంది బాక్సింగ్ క్రీడాకారులకు గ్లోవ్స్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి ఎల్లయ్య, మనోజ్ కుమార్, కార్తీక్, శ్రీనివాస్, లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు పట్టుబడ్డ జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్

● మధ్యవర్తిగా వ్యవహరించిన వ్యక్తి అరెస్టు
● ఇరువురు నిందితుల్ని నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామన్న ఏసీబి అధికారులు



**జగదిరిగుట్ట మే, 24 (వార్తాప్రభ) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా ఎస్సై కె.శంకర్ ను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శంకర్ 15,000 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. విషయానికొస్తే జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో బ్యాడ్ వారు పెళ్లిళ్లకు బ్యాండ్లు కొడుతుండడంతో సౌండ్ పొల్యూషన్ సాకుతో వారి దగ్గర ఉన్నటువంటి బ్యాండ్ సామాగ్రిని పోలీస్ స్టేషన్ కు తరలించి డబ్బులను డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులు తెలిపారు. ఇందులో మధ్య వర్తి అయిన నాగేందర్ ద్వారా ఈ తతంగమంతా నడిపించినట్లు సమాచారం. అరెస్టు చేసిన వీరిద్దరిని



నాంపల్లి కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ముందర హాజరు పరిచనున్నట్లు అధికారులు తెలియజేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలు అడిగితే 1064 అను నెంబర్ కు డయల్ చేసి, అలాగే వాట్సాప్ నంబర్ (9440446106) ద్వారా కూడా సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## ఈ నెల 27 నుంచి హైదరాబాద్ లో సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

**హైదరాబాద్, మే, 24 (వార్తాప్రభ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ శివసేన రెడ్డి అన్నారు. దాని కారణంగానే జాతీయ స్థాయి క్రీడలకు ఎక్కువ శాతం తెలంగాణ రాష్ట్రం అధిత్యం ఇస్తుందని తెలిపారు. ఈ నెల 27 నుండి 31 వరకు 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ కు హైదరాబాద్ అధిత్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో సాట్స్ చైర్మన్ కార్యాలయంలో ఛాంపియన్ షిప్ కు సంబంధించిన పోస్టర్ ను స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోని బాలాదేవితో కలిసి శివసేనరెడ్డి ఆవిష్కరించారు.హుస్సైన్ సాగర్ లేక్ లో నిర్వహించే నేషనల్ ఛాంపియన్ షిప్ లో 25 రాష్ట్రాల నుండి 350 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు చైర్మన్ శివసేనరెడ్డి తెలిపారు.

# హైదరాబాద్

## శిల్పారామంలో అలరించిన డాక్టర్ వినీల రావు శిష్య బృంద నృత్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,మే 24 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో డాక్టర్ వినీల రావు శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది.గణేష్ పంచరత్న,బ్రహ్మాంజలి,శివ తాండవం,బృందావన నిలయే,రామాయణ శబ్దం, జతిస్వరం,బాల గోపాల తారంగం,కొలువైతివా రంగ సాయి,భో శంభో,దశావతారం, హిందోళ తిల్లాన అంశాలను కళాకారులూ రుత్విజ,శాన్వి, వివేకా,సమ్రితి,ఆరాధ్య,సిరి చందాన,గౌతమి,శిరీష,రితిక, విశీతా,సింధు,సాయి సరయు, వైష్ణవి,చరిత కృష్ణ,స్రవంతి,దివ్య, గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.గౌరీ శంకర్ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**టి యు డబ్ల్యూ జె సర్కిల్ అధ్యక్షులు జార్జ్ విల్సన్**




**మల్కాజ్ గిరి, మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మల్కాజ్ గిరి సర్కిల్ టియుడబ్ల్యూజే అధ్యక్షులు జార్జ్ విల్సన్ కోరారు శనివారం మల్కాజిగిరి సర్కిల్ గాంధీ పార్క్ ప్రాంగణంలో ఉన్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈనెల 31న టి జె ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్, హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచలేదని పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీకి నిధులు కేటాయించి జర్నలిస్టులకు చేయూతనందిస్తూ మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు అధిక సాయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై సీతకను వేస్తుందని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గిరి , మురళీ కృష్ణ , రాజేందర్, పాండు, నరేష్ బాబు, సాయి కిరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నిజాంపేట్ మే 24 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల లో అభివృద్ధి పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టవలసిన చర్యలను అధికారులు చేపట్టి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ కమీషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మెర్వో, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, విద్యాశాఖ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ రైల్వే ఆర్ఓబి వంతెనకు 184 కోట్లు మంజూరు.

**షాద్ నగర్, మే 24 (వార్తాప్రభ):** ఆర్ఓబి నిర్మాణానికి ప్రభుత్వం 184 కోట్ల రూపాయలను కేటాయించిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేసిన కాలనీవాసులు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే గేటు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడిటోరియల్

## అమెరికా టు యూకే.. తరలిపోతున్నారు..

ఎక్కడ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, అవకాశాలు, ప్రశాంతత ఉంటుందో అక్కడికే అందరూ వెళ్లిపోతారు. ఒకప్పుడు అమెరికా కలల సౌధంగా ఇండియన్స్ కు ఉండేది. అందుకే తెలుగువాళ్లు అందరూ అక్కడకు ఎగేసుకుంటూ వెళ్లిపోయి ఎంతో సాధించారు. కానీ రోజులు ఎప్పుడూ అలాగే ఉండవు కదా.. అమెరికా కూడా మారింది. వలసలతో ఉక్కిరి బిక్కిరి అయ్యింది. ట్రంప్ లాంటి అధ్యక్షుడిని పుట్టించింది. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్ తో అమెరికన్స్ నే అమెరికాలో ఉండని పరిస్థితులు దాపురించాయి. అక్కడ ట్రంప్ అస్థవ్యస్థ విధానాలతో ఇప్పుడు అమెరికన్లు కూడా ఆ దేశాన్ని వీడి ప్రపంచంలోనే పురాతన ప్రజాస్వామ్య దేశమైన బ్రిటన్ కు వలసపోతున్న దుస్థితి అమెరికాలో కనిపిస్తోంది. ఈ ట్రెండ్ ఇప్పుడు వైరల్ అవుతోంది.అమెరికా నుంచి తరలిపోతున్నారు. ప్రపంచంలోనే పురాతన స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశం యూకేకు వలసవెళుతున్నారు. అమెరికాలోని అనిశ్చితి, రాజకీయ మార్పులు, డొనాల్డ్ ట్రంప్ నిబంధనలు..ఆంక్షలు, విధానాలతో విసిగివేసారిన అమెరికన్లు తాజాగా సురక్షిత స్వేచ్ఛాయుత దేశమైన బ్రిటన్ కు వెళ్లిపోతున్నారు. అమెరికా రాజకీయాల్లో చోటు చేసుకున్న కీలక పరిణామాల నేపథ్యంలో అమెరికన్లు ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన వెంటనే యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పౌరసత్వం కోసం అమెరికన్ల నుండి అపూర్వమైన స్థాయిలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. తాజా నివేదికలు ఈ స్పష్టమైన మార్పులు సూచిస్తున్నాయి.యూకే ఇమ్మిగ్రేషన్ విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ట్రంప్ రెండవ దఫా అధ్యక్ష పదవిని చేపట్టే సమయంలో ముఖ్యంగా ప్రమాణ స్వీకారానికి ముందు , ఆ తర్వాత నెలల్లో అమెరికా పౌరుల నుంచి దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది కేవలం పెరుగుదల మాత్రమే కాదు.., ఒక రికార్డు స్థాయి పెరుగుదల అని విశ్లేషకులు చెబుతున్నారు."రాజకీయ అస్థిరత, సాంస్కృతిక విభజన , ప్రజాస్వామ్య విలువల పట్ల పెరుగుతున్న ఆందోళనల కారణంగా చాలామంది అమెరికన్లు ప్రత్యామ్నాయ నివాస, పౌరసత్వ మార్గాలను అన్వేషిస్తున్నారు" అని ఓ యూకే ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్ %బజూఖనెఅ.ఎశీవ% కు వెల్లడించారు. "భాషా అనుకూలత, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు.. అమెరికాతో ఉన్న చారిత్రక సంబంధాల కారణంగా యూకే వారికి ఆకర్షణీయ గమ్యస్థానంగా మారింది," అని ఆయన పేర్కొన్నారు.ఇది ట్రంప్ మొదటి పదవీకాలంలోనూ చూసిన ట్రెండ్‌ను గుర్తుకు చేస్తోంది. అయితే ఈసారి దరఖాస్తుల పరిమాణం మరింతగా పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది కొందరు అమెరికన్లు తమ భవిష్యత్తును మరో దేశంలో చూసే అవకాశాన్ని సూచిస్తున్నట్లుగా కనిపిస్తోంది.ఈ పరిణామానికి సామాజిక మాధ్యమాలు కూడా గణనీయంగా ప్రేరణగా మారాయి. ట్రంప్ ప్రమాణ స్వీకారం అనంతరం చ%జుఇఔఖూూ% అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి రావడం, పలువురు సెలబ్రిటీలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, టెక్ ఉద్యోగులు వంటి వారు ద్వైపౌరసత్వం లేదా వలస అవకాశాలపై విచారణ చేయడం.. అమెరికా నుంచి అనువైన దేశాలకు తరలిపోవడంతో ఈ ట్రెండ్‌ను మరింత స్పష్టం చేస్తోంది.యూకే ప్రభుత్వ అధికారులు ఈ పెరుగుదలను నిజమేనని అంగీకరించారు. ప్రతి దరఖాస్తును పరిశీలిస్తామని తెలిపారు. "మేము ప్రతీ దరఖాస్తును సమగ్రంగా, మెరిట్ ఆధారంగా పరిశీలిస్తాం" అని యూకే హోం ఆఫీస్ ప్రతినిధి స్పష్టం చేశారు. ఈ ట్రెండ్ అమెరికాలో ప్రస్తుతం నెలకొన్న విభజన, అనిశ్చితి వాతావరణాన్ని ప్రతిబింబించడంతో పాటు, రాజకీయ అసంతృప్తి ఉన్న వ్యక్తులకు యూకే ఒక గ్లోబల్ ఆశ్రయం గమ్యంగా నిలుస్తున్నదనే అంశాన్ని కూడా హైలైట్ చేస్తోంది.

## ఎమ్మెల్యేసుజనా చౌదరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ పరామర్శించారు. లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి హైదరాబాదులోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు .విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని జలీల్ ఖాన్ ఆకాంక్షించారు.

## ఉండు వారే!



ఆపదలో తోడుగా
శిఖరమంత అండగా
ఉండు వారే! ఆప్తులు
నిజమైన స్నేహితులు
బ్రతుకులో నీడగా
పదిలమైన మేడగా
ఉండు వారే! మన వారు
వారికెవరు సాటి రారు
చీకటిలో దివ్వెగా

పయనంలో త్రోవగా
ఉండు వారే!బంధువులు
నిజముగా ఆరాధ్యులు
ఎదుగుదలకు వారధిగా
నడిపించే సారథిగా
ఉండు వారే! గొప్ప వారు
జనహితం వారు కోరు

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580

# మోటారు వాహన చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు.





**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో నగరంలోని స్విగ్గీ, జొమాటో రన్నర్స్, వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్ మరియు కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో ఈ రోజు పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మీటింగ్ నిర్వహించి, వారికీ రహదారి భద్రతా నియమాలు , ఎమ్ ఏ యాక్టు చట్టాల మీద అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.... నగరంలో స్విగ్గీ, జొమాటో రన్నర్స్ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్ తప్పక ధరించాలి. వారి మోటార్ సైకిల్ యొక్క అన్ని రికార్డ్స్ వాలిడ్ గా ఉండాలన్నారు.త్వరగా డెలివర్ చేయాలనే ఆతృతతో హై స్పీడ్ గా వెళ్ళడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడరాదని, వన్ వే నిబంధనలు ఉల్లంఘన చేయరాదన్నారు. తప్పనిసరిగా రోడ్డు బద్రతా నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు. అదేవిధంగా వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్ మరియు కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో మాట్లాడుతూ ........ మోటారు వాహనాల చట్టం సూచించిన రంగు మరియు సైజులలో మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై నెంబర్లు స్టిక్కరింగ్ చేయాలని, మరే ఇతర బొమ్మలుగానీ, సూక్తులు గాని నెంబర్ ప్లేట్స్ పై అతికించ రాదని, హెచ్చరించారు. ఆర్.సి. చూసి అందులో ఉన్న నెంబర్ మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై అతికించాలని, రాంగ్ నెంబర్ ప్లేట్స్ తయారు చేయరాదని, అలా చేస్తే అది క్రిమినల్ కేసు అవుతుందని తెలియజేశారు. కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను అతికించే వాళ్లు, ఖచ్చితంగా 70% పారదర్శకంగా ఉండేలా మాత్రమే బ్లాక్ ఫిల్మ్ అతికించాలని, ఒక వేళ కారు ఓనర్ అంతకు మించి డిమాండ్ చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, విజిబిలిటీ లేని బ్లాక్ ఫిల్మ్ వల్ల కారు డోర్స్ లాక్ అయి అందులో చిక్కుకున్న పిల్లలు ఊపిరి ఆడక మరణించిన ఉదాహరణలు కూడా ఉన్నాయని హితవు పలుకుతూ పలు సూచనలు సలహాలను అంధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి. వంశీధర్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేఎల్ రావు పార్కు లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు,నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల ప్రకారము శనివారం 46వ, శానిటరీ డివిజన్ లోని కేఎల్ రావు పార్కు లో యోగాంధ్ర కార్యక్రమంనిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు నెలరోజులపాటు యోగా ప్రాక్టీస్ చేసుకొనుటకునగరపాలక సంస్థ జోనల్ కమిషనర్-1 ఆధ్వర్యంలో శాశ్వత వేదిక మరియు మాట్స్ ఏర్పాటు చేసి ప్రజలకుఅందుబాటులో ఉంచుటకు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం ఆరు నుండి ఏడు గంటల వరకు జరుగుతుంది. స్థానిక యోగ ట్రైనర్‌సుబ్బారావు ఆధ్వర్యంలో యోగాసనాలు చేయిస్తున్నారు. కావున 46 మరియు 47డివిజన్ ప్రజలందరూ ఈ కార్యక్రమం వినియోగించుకోగలరు.జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్ర ప్రజలందరూ యోగాసనాలు నేర్చుకొని ఆరోగ్యఆంధ్రప్రదేశ్ గా తయారు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని అలాగే నిత్యం యోగా చేస్తూ ప్రజలు తమ తమ ఆరోగ్యం మెరుగు పర్చుకోవాలని ఈ సందర్భంగా ఓటేశ్వరరావు పిలుపునిచ్చారు. జూన్ 21న విశాఖపట్నంలో జరుగుఅంతర్జాతీయ యోగా దినోత్సవం కి ముఖ్యఅతిథిగా వచ్చు గౌరవనీయులు నరేంద్ర మోడీ హాజరుఅయ్యే కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నగరపాలక సంస్థ కమిషనర్‌హెచ్ఎం ధ్యాన చంద్ర ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమములో ఏ ఎమ్ ఓ హెచ్-1 డాక్టర్ అన్నపూర్ణ , నగర శానిటరీ సూపర్వైజర్ ఓటేశ్వరరావు , డి ఈ మాధవి , డి ఈకరుణాకర్ ,46,47 డివిజన్ స్పెషల్ ఆఫీసర్స్, కే ఎల్ రావు పార్క్ వాకర్ కమిటీ అధ్యక్షులు పట్నాయక్,46,47 డివిజన్ సెక్రటరీ లు, వివిధ విభాగాల నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను మండలంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు



**మచిలీపట్నం మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం వాసులు పోలేరమ్మ జాతరకు మొక్కుబడులు తీసుకొని శనివారం బంటుమిల్లి మండలం అమ్మవారి గుడికి తరలి వెళ్లారు. కృత్తివెన్ను మండలం కొమల్లపూడి పాటిమీద ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి చైత్రమాసంలో జరిగే శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు శ్రీ పోలేరమ్మ భక్త బృందం వారి ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా జరుగుతున్నవి. గ్రామస్తులకు ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన చరిత్ర గల శ్రీ పోలేరమ్మ జాతర ఈనెల 21/05/2025 నుండి 25/05/2025 వరకు జరుగును. శ్రీ పోలేరమ్మ భక్త బృందం కమిటీ వారు స్థల పురాణం గురించి మాట్లాడుతూ పూర్వం ఎక్కడో భూగర్భంలో ఉన్న పోలేరమ్మ కి పసుపు కుంకుమలు నోచుకోక 11 సంవత్సరముల ఒక బాలుడు పై వచ్చి గ్రామం సుభిక్షంగా ఉండాలంటే భక్తులకు తమ కోర్కెలు తీర్చాలంటే నాకు గద్దె నిర్మించి జలాభిషేకం నిర్మించి తొమ్మిది బిందెలతో నీళ్లు జలాభిషేకం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన ఎడల మీరు కోరిన కోరికలు తీర్చగలదానని శ్రీ పోలేరమ్మ బాలుడు నోట పలికించనని వారు తెలియజేశారు. అప్పటినుండి పెడన నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల గ్రామస్తులే కాకుండా ఇతర జిల్లాల నుండి, పొరుగు రాష్ట్రాలనుండి ప్రతి శుక్రవారం కొమల్లపూడి పాటిమీద గల శ్రీ పోలేరమ్మను భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి శుక్రవారం భక్తులు పక్కనే ఉన్న కొలను లో తొమ్మిది బిందెల నీళ్ల జలాభిషేకం చేసి తమ కోర్కెలు కోరిన యెడల మరలా వచ్చే శుక్రవారం నాటికి కోర్కెలు నెరవేరునని భక్తుల విశ్వాసం., గణాచారి వలవల నాగరాజు, స్వామి కమిటీ ప్రెసిడెంట్ పత్తిపాటి బలరాం వైస్ ప్రెసిడెంట్ ,ఏనుగు శ్రీనివాసరావు, సాయల బాబులు, సురవరపు నాగరాజు ,ఇల్లా రామాంజనేయులు, ముసలయ్య ,కొప్పినేటి ఏడుకొండలు, బోయిన శ్రీనివాసరావు ,పాశం బాలాజీ ,అందే వెంకట పుల్లారావు కమిటీ బృందం భక్త బృందం తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ బీజేపీ నేతలతో కలిసి పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ బీజేపీ నేతలతో కలిసి శనివారం సుజనా చౌదరిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరితగతిన కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని వారు ఆకాంక్షించారు.ఏపీ బీజేపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు,బీజేపీ నేతలు అవ్వారు బుల్లబ్బాయి, నున్న కృష్ణ, కోలపల్లి గణేష్, మొరం సత్యసాయి ప్రసాద్, పచ్చి పులుసుల శివప్రసాద్, కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, కిట్టు తదితరులు పరామర్శించారు.

### పరిశ్రమల యజమానులు నిబంధనలు పాటించాలి

**- విజయవాడ ఆర్డీవో కె.చైతన్య**



**ఇబ్రహీంపట్నం, మే 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** పరిశ్రమల యజ మానులు నిబం ధనల ప్రకారం ట్రేడ్ లైసెన్సులు, పన్నులు చెల్లించాలని విజయవాడ ఆర్డీవో కె. చైతన్య తెలిపారు. కొండపల్లి పారిశ్రామికవాడ ఐలా ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల యజమానులు పన్నులు తక్కువ చెల్లించడం వల్ల మున్సిపాలిటీ ఆదాయం తగ్గిపోతుందన్నారు. అందరూ విధిగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు.

**కొండపల్లి బొమ్మల ప్రత్యేకతను చాటే విధంగా అభివృద్ధి** అనంతరం కొండపల్లి పురపాలక సంఘంలో అధికారులతో సమావేశమయ్యారు. కొండపల్లి బొమ్మల ప్రత్యేకతను చాటే విధంగా ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. యోగా డే ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పురపాలక సంఘం పరిధిలోని 16 షాపులను మూడేళ్లకు లీజుకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రికెట్ గ్రౌండ్ పరిశీలన నిమిత్తం కర్నూల్ వెళ్లిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కర్నూల్ ఎంపి బస్తాపాటి నాగరాజు తో కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన నివాసానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు మంత్రి భరత్, రాజ్యసభ మాజీ ఎంపి టీజీ వెంకటేష్ సాదర స్వాగతం పలికారు. ఎంపి కేశినేని శివనాథ్ కు టీజీ వెంకటేష్ పుష్పగుచ్ఛం అందించగా, మంత్రి టీజీ భరత్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అలాగే కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు ను కూడా టీజీ భరత్ శాలువాతో సత్కరించారు.

## అఫ్రీన్ తాజ్ కి 25000రూ నగదు బహుమతి అందజేత

**శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి**




**చేజర్ల మే 24 (వార్తాప్రభ)** ఆత్మకూరు డివిజన్ స్థాయిలో 2024-25 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో చేజర్ల లో ఉన్న లుంబిని విద్యాలయం విద్యార్థిని షేక్ ఆఫ్రీన్ తాజ్ 600 కు గాను 596మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.అందుకు గాను శ్రీ సాంబ శివరావు చారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వర రెడ్డి ఆ విద్యార్థినికి 25000/- నగదు బహుమతిని అందచేసి అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులు అలాగే ఉపాధ్యాయుని ఉపాద్యాయులు లుంబిని విద్యాలయ కరస్పాండెంట్ బి. రమేష్ పాఠశాల మరియు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ

**చేజర్ల మండల తహాశీల్దారు బి.మురళి**



**చేజర్ల మే 24 (వార్తాప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 1 వ తేది నుండి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయవలసి ఉన్నందున శనివారం తహశీల్దారు బి.మురళి డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. తహశీల్దారు మురళి మాట్లాడుతూ జూన్ 1 నుండి 15 వరకు ప్రతీ డీలర్ షాప్ వద్ద డీలర్లు అందుబాటులో ఉండి రైస్ కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలని గ్రామాలలో రైస్ కార్డుదారులకీ ముందుగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.అదేవిధంగా వికలాంగులు అదే విధంగా 65 సంవత్సరాలు పైబడి మంచం పట్టిన వారికి డీలర్ ద్వారా సరుకులు డోర్ డెలివరీ చేయబడునని తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ డిటి రవి మండల పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులుగా షేక్ సిరాజుద్దీన్ ఎన్నిక

**పార్టీ బలోపేతంకి కృషి చేస్తా...షేక్ సిరాజుద్దీన్**



**చేజర్ల మే 24 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతానికి భవిష్యత్తులో పార్టీ మరింతగా బలపడేందుకు నియోజకవర్గం లోని అన్ని మండలాలకు అధ్యక్షులను నియమించడం జరిగినది.అందులో భాగంగా చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా షేక్ సిరాజుద్దీన్ ను నియమించడం జరిగినది.చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు.అలాగే పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తానని పార్టీలో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత- డిఆర్ఓ





**మచిలీపట్నం మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం నగరంలోని పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ( ఐ ఆర్ సి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఆర్ఓ ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం డిఆర్ఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత అని ప్రజలందరూ ఆ దిశగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.ఐ ఆర్ సి ఎస్ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థని మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నెలకొల్పబడిందన్నారు. జిల్లా ఐఆర్సిఎస్ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉంటూ రక్త దానాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే మచిలీపట్నంలో మొదటి శిబిరం ఏర్పాటు చేశారన్నారు. రక్తదానం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క రక్తదాన కార్యక్రమమే కాకుండా మిగిలిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా సజావుగా చేయాలన్నారు.మునిసిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రక్తదానం ఒక మహా దానం అని, వాస్తవంగా ప్రకృతిలో తయారు చేయడానికి వీలు లేనిదన్నారు. రక్తం గాని నీరు గాని తయారు చేయలేమని, రక్తం కొరత ఎక్కువగా ఉన్నందున ఐ ఆర్ సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరం చేపట్టారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆ విధంగా చేసిన రోజున వారికి సెలవు కూడా ఉంటుందన్నారు.ఐ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని మండలాల్లోనూ ఐఆర్సిఎస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా మచిలీపట్నంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ స్వయంగా పాల్గొని రక్త దానం చేయడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుకు సహకరించిన డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, స్థానిక ప్రముఖులు కుంచే నాని, డాక్టర్లు హనుమంతరావు, శివ ప్రసాద్, ఐ ఆర్ సి ఎస్ సమన్వయకర్త హరికృష్ణ, యాజమాన్య సభ్యులు రామ్ బాలాజీ, రమేష్,మాధవి, కృష్ణ తేజ, డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిను పరామర్శించిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో సుజనా చౌదరిని కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆకాంక్షించారు.

## రేషన్ డీలర్లకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**జగ్గయ్యపేట మే 24 (వార్తప్రభ)** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజాభిప్రాయం చేసి రేషన్ పంపిణీ విధానాన్ని మరల రేషన్ షాపుల ద్వారా ఇచ్చుటకు ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని స్వాగతిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ డీలర్లు పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఎప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీరామ్ యాదవ్ గార్కి శుభాకాంక్షలు



మాటల్లో మాధుర్యం
చేతల్లో ఔదార్యం
ఉన్నోడు శ్రీరామ్ యాదవ్ గారు
జర్నలిస్టు గా! చాతుర్యం
జ్ఞాని జైల్ సింగ్ అవార్డుకు
అసలసిసలు అర్హుడు
వార్తాప్రభ సంపాదకులు
జర్నలిస్టు గా మగధీరుడు
పత్రిక సంపాదకులకు
శ్రీరామ్ గారు ఘన స్ఫూర్తి
స్వయం కృషితో ఎదిగి
జర్నలిస్టులకు తెచ్చె కీర్తి
అక్షర నీరాజనాలు
అభినందన మందారాలు
శ్రీ రామ్ యాదవ్ గారికి
మచ్చలేని మహా మనిషికి
అవార్డు అందుకున్న
శుభవేళ శుభాకాంక్షలు
కవి గద్వాల సోమన్న
గేయాల పుష్ప మాలికలు

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580


# ఉర్దూను విద్యను పిల్లలకు దూరం చేయొద్దు

- **పశ్చిమ ఇబ్రహీంపట్నం ఎంపీయూపీ పాఠశాలలో ఎస్జీటీ ఉర్దూ పోస్టు కేటాయించాలి**
- **ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సర్వర్ సాహెబ్ (గోరె) విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)** కొండపల్లి పట్టణ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం ఎంపీయూపీ పాఠశాలలో ముస్లిం మైనార్టీలకు ఉర్దూ చదువుకునే అవకాశం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మెజార్టీ ముస్లిం జనాభా ఉన్నారు. ముఖ్యంగా ముస్లిం బాలికలు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. స్థానిక పాఠశాలలో ఎస్జీటీ ఉర్దూ పోస్టు కేటాయిస్తే బాలికలు కూడా తమ చదువు కొనసాగించే అవకాశం ఉంది.రాష్ట్రంలో ప్రాంతీయ మరియు అధికారిక భాష తెలుగు కాగా ద్వితీయ భాషగా ఉర్దూను గుర్తించారు. ముస్లిం సమాజంలో మహిళలు ఉర్దూకు మాత్రమే ప్రాధాన్యమిస్తారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్నా స్కూల్ లో ఉర్దూ బోధన లేక బాలికలు చదువుకు దూరమవుతున్నారు. ఇక్కడి పాఠశాలలో ముస్లిం పిల్లలు సైతం అధికంగా ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్దుబాట్లలో భాగంగా పశ్చిమ ఇబ్రహీంపట్నం పాఠశాలకు ఎస్జీటీ ఉర్దూ పోస్టు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు కూడా సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ముస్లిం మైనార్టీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఉర్దూ లేకపోతే భవిష్యత్ అంధకారం



పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఎన్నో ఏళ్ళుగా ముస్లింలు అధిక శాతం ఉన్నారు. ఇలాంటి చోట ముస్లిం మైనార్టీ పిల్లలు చదువుకోవడానికి ఉర్దూ లేకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉర్దూ చదివే అవకాశం లేక ముస్లిం యువత మదర్సాలకు వెళ్లి అక్కడ కేవలం మతపరమైన అంశాలను నేర్చుకుని, సరైన విద్య లభించక భవిష్యత్ ను అంధకారం చేసుకుంటున్నారు. ఎస్జీటీ ఉర్దూ పోస్టులు మంజూరు చేయించి మైనార్టీల పిల్లలకు ఉర్దూ బోధనను అందుబాటులోకి తేవాలి. ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలి.

**షేక్ సర్వర్ సాహెబ్ (గోరె), ముస్లిం మైనార్టీ నాయకుడు**

# శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శనివారం ప్రత్యేక పూజలు







**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి క్షేత్రంలో శనివారం ఆది దంపతుల సన్నిధికి భక్తులు విశేషసంఖ్యలో అమ్మవారి ని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ శనివారం ఉదయం కుటుంబంతో సహా శాంతి కళ్యాణం పూజలో పాల్గొన్నారు.అనంతరం ఈవో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురు ప్రకాష్, దేవస్థానం ఇ. ఇ శ్రీ కోటేశ్వరరావు వార్ల తో దుర్గా ఘాట్ పరిశీలించారు.ఇంజినీరింగ్ సిబ్బంది కి పలు ఆదేశాలు ఇచ్చారు.దుర్గా స్నానఘాట్ ఇంకా విస్తరణ, కొండ చరియల తొలగింపు, ఆక్రమణల తొలగింపు, భక్తులకు సబ్ వే అందుబాటులోకి తీసుకు రావడం పై చర్చించారు.ఆషాఢ మాసం సారె సమర్పణ, శాఖంబరి ఉత్సవాలు, శ్రావణ మాసం, దసరా ఉత్సవాలకు ఇప్పటి నుండే సన్నద్ధం అవుతున్నామని, సెప్టెంబర్ నెలలోనే దసరా ఉత్సవాలు వచ్చినందున ఇప్పటి నుండి ప్రతి రోజు విలువైనదేనని, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణపనులు దసరా కి ముగించేందుకు సిద్ధం అవుతున్నామని శీనానాయక్ తెలిపారు.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనం వేళలు ప్రకటించిన కార్యనిర్వహణాధికారి



**విజయవాడ పశ్చిమమే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దర్శనార్థం ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తులకు ముఖ్యమైన గమనిక అంటూ కార్యనిర్వహణాధికారి శీనానాయక్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతిరోజు ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.15 మధ్య శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహా నైవేద్య సమర్పణ నిమిత్తం అంతకు ముందు ఆనవాయితీ ప్రకారం ఆలయ శుద్ధి కార్యక్రమం ఉన్నందున ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదల చేస్తున్నట్లు తెలియజేశారు.దేవస్థానంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున పార్కింగ్ సమస్య ఎదురవటం, నైవేద్య సమయంలో దర్శన విరామం వలన పసిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు కొద్ది సమయం వేచి ఉండ వలసివస్తున్నందున ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు కాకుండా అంతకు ముందు, ఆ తరువాత సమయాలలో దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవాలని శీనానాయక్ తెలియజేశారు.ఈ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండుటవలన భక్తులు ఇబ్బంది పడకుండా, సకాలంలో శ్రీఅమ్మవారి దర్శనం త్వరితగతిన చేయించి సంతృప్తిగా వెళ్ళేందుకు గానూ ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదలకు నిర్ణయించినట్లు ప్రకటించారు.ప్రతీరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 వరకు ఎప్పటి లాగనే 4 క్యూలైన్లద్వారా శ్రీఅమ్మవారి దర్శనం పరిపూర్ణంగా చేసుకొనవచ్చున్నారు.నైవేద్య విరామము, రద్దీ సమయం అయిన ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వీలైనంత వరకు దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవద్దని, వి.ఐ.పి.దర్శన రిక్వెస్ట్‌లు కోరవద్దని మనవిచేశారు.భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరు దేవస్థానంతో సహకరించవలసినదిగా కోరుచున్నామని కార్యనిర్వహణాధికారి వి కే శీనానాయక్ తెలిపారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన రావు



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి )ను ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన రావు , ఎన్టీఆర్ జిల్లా రజక అభ్యుదయ సంఘం అధ్యక్షుడు రేగళ్ల లక్ష్మణరావు పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి వైద్యుల సూచనల మేరకు హైదరాబాదులోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు .విషయం తెలుసుకున్న ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన రావు , ఎన్టీఆర్ జిల్లా రజక అభ్యుదయ సంఘం అధ్యక్షుడు రేగళ్ల లక్ష్మణరావు శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు . ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు .

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి )ను ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించారు. ప్రమాదవశాత్తు లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో సుజనా చౌదరిని కలిసి పరామర్శించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.ఆల్ ఇండియా మోటార్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమంచిలి ఈశ్వరరావు, కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు చెన్నుపాటి వజీర్, ఏ సురేష్ , ఎ వి బి సత్యనారాయణ, యలమంచిలి శ్రీధర్, సూరపనేని సురేష్ తదితరులు పరామర్శించారు.

## పిల్లల మిస్సింగ్ డే సందర్భంగా న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు






**జగ్గయ్యపేట మే 24 (వార్తప్రభ)** మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు మే 25న పిల్లలు మిస్సింగ్ డే సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు జగ్గయ్యపేట కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూషన్ నందు బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన పిల్లల మిస్సింగ్ పై పిల్లలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ పిల్లల కోసం కొన్ని సూచనల తెలియజేయటంజరిగింది. చిన్న పిల్లలు అనుమతి లేని వ్యక్తులతో మాట్లాడవద్దని, తెలియని వారి నుండి నుండి బహుమతులు చాక్లెట్లు, బొమ్మలు తీసుకోకూడదని పిల్లలు ఒంటరిగా ప్రయాణించవద్దని పాఠశాల, ట్యూషన్ లేదా ఆటలకు వెళ్తున్నప్పుడు ఎప్పుడూ స్నేహితులు లేదా పెద్దలతో కలిసి వెళ్లాలని అత్యవసర సమాచారాన్ని అందించేందుకు పిల్లలు తల్లిదండ్రుల పేరు, ఫోన్ నంబరు, ఇంటి చిరునామా గుర్తుపెట్టుకోవాలనిఎవైనా బలవంతంగా తీసుకెళ్లేందుకు యత్నిస్తే నాకు తెలిసినవాడు కాదని అని గట్టిగా అరవాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే అత్యవసర నంబర్లు 100 (పోలీసు), 1098 (చైల్డ్‌లైన్), పిల్లలకు సూచనలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాది రాయపూడి శ్రీనివాసరావు, న్యాయవాదులు అన్నెపాగ కరుణ శ్రీ, ఉప్పుతోళ్ల అంకమ్మ రాజు, యం.మురళి, యం.నరేష్, విజయ కుమారి, శ్రావణ్ కుమార్, కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ వడ్డేపల్లి అమర్నాథ్,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం లో అక్రమ ఇసుక రవాణా

**పోలవరం, మే 24 (వార్తప్రభ)**తూర్పుగోదావరి జిల్లా హుక్కుంపేట గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ఏలూరు జిల్లా పోలవరం ఇటుక బట్టీలకు మట్టిని పది చక్రాల లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. పర్మిషన్ లేని ఈ రవాణాపై సమాచారం అందిన పోలవరం విఆర్ఓలు, తక్షణమే స్పందించి మార్గమధ్యంలో లారీలను ఆపి తనిఖీలు నిర్వహించారు

# అన్నదానం కు 50 వేల 508/ రు.లు, గోసంరక్ష ణ కు 50 వేల 508/ రు.లు విరాళం



**పెనుగంచిప్రోలు, మే 24( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు నిత్య అన్నదానం కు పెనుగంచిప్రోలు గ్రామ కాపురస్తులు తేలప్రోలు ప్రభాకర్ రావు, కమల కుమారి దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 50,508 రూపాయలు,గోసంరక్షణకు 50,508రూపాయలు విరాళము ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ బీహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ కు శనివారం అందజేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు, ఆలయ ఏఈఓ తిరుమలేశ్వర్రావు పాల్గొన్నారు, దాతలకు ఆలయఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# అనీల్ దూకుడిని ఇప్పట్లో ఆపలేం!



యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి సక్సెస్ కి ఇంతవరకూ బ్రేక్ పడలేదు. 'పటాస్', 'సుప్రీమ్', 'రాజా ది గ్రేట్', 'ఎఫ్-2', 'ఎఫ్-3', 'భగవంత్ కేసరి', 'సంక్రాంతికి వస్తున్నాం 'అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్లే. సంక్రాంతి విజయంతో బాక్సాఫీస్ నే షేక్ చేసాడు. అతడి కెరీర్ లో ఇదే భారీ వసూళ్ల చిత్రం. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. దీంతో చిరంజీవితో పట్టాలెక్కించిన 157వ చిత్రం బాక్సాఫీస్ బరిలో 500 కోట్ల టార్గెట్ గా బరిలోకి దిగుతుంది.ఆ రేంజ్ ని టచ్ చేస్తుందని అంచనాలు బలంగా ఉన్నాయి. ఇంతవరకూ అనీల్ పై నెగిటివిటీ కూడా లేదు. మరి అనీల్ సక్సెస్ స్పీడ్ కి బ్రేక్ పడేది ఎప్పుడు? అంటే ఇప్పట్లో సాధ్యం కాదంటున్నాడు అనీల్. అందుకు ఇంకా ఇంకాస్త సమయం పడుతుందని తన సక్సస్ పై ధీమా వ్యక్తం చేసాడు. కానీ కచ్చితంగా ఏదో ఒక రోజు బ్రేక్ మాత్రం తప్పనిసరి అంటున్నాడు. ఎల్లకాలం ఒకేలా ఉండదని..ఒక్కొక్కరిది ఒక్కో టైమ్ నడుస్తుంది.అలా సాగినంత కాలం బాగానే ఉంటుంది. సక్సస్ కి బ్రేక్ పడితే మాత్రం పుంజుకోవడానికి సమయం పడు తుంది. ఒక్కోసారి ఆ ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. పూరి జగన్నాధ్, శ్రీను వైట్ల ఒకప్పుడు ఎన్నో బ్లాక్ బస్టర్లు ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరు బ్యాడ్ ఫేజ్ లో ఉన్నారు. గత సక్సెస్ లు చూసి అవకాశాలు అందు కుంటున్నారు. అయితే ఈ అవకాశాలు కూడా ఎంతో కాలం రావు. హిట్ పడితేనే కొత్త ఛాన్సులకు దారుంటుంది.లేదంటే అవకాశాలు మరింత జఠిలమవుతాయి. అటుపై ఇండస్ట్రీలో కొనసాగడమే ప్రశ్నార్ధకంగా మారు తుంది. వి. వినాయక్ సక్సెస్ లు ఇచ్చినంత కాలం ఇచ్చారు. ఆ తర్వాత వైఫల్యాలతో దర్శకుడిగా దూర మైన సంగతి తెలిసిందే. ఇండస్ట్రీలో ఇదో ప్రోసస్. ఇక్కడ ఎవరూ అతీతులు కారు. ఫాంలో ఉన్నంత కాలం తిరుగుండదు. అది కోల్పోతేనే పాత పునాదిపై మళ్లీ గోడలు కడదామన్నా? బలహీనంగా మారతాయి.

# ఆ వాసన ఎంత బావుంటుందో..!



సౌత్ స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఆఖరిగా మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ సరసన సికందర్ లో నటించిన రష్మిక దాని కంటే ముందు ఛావా సినిమాలో నటించి అందరినీ మెప్పించింది. ఛావా సినిమాలో విక్కీ కౌశల్ సరసన నటించి ఆ సినిమాలో తన నటనతో ఎంతో మంచి ప్రశంసలు అందుకుంది రష్మిక.ప్రస్తుతం రష్మిక పలు భాషల్లో సినిమాలు చేస్తూ తన డైరీని మరో రెండేళ్ల పాటూ చాలా బిజీగా ఉంచుకుంది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో థామా సినిమా చేస్తున్న రష్మిక ఆ సినిమాలో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. దాంతో పాటూ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న కుబేరలో కూడా రష్మిక నటిస్తుంది. ఇవి కాకుండా ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్ బో సినిమాల్లో కూడా రష్మిక నటిస్తోంది.అయితే రష్మిక ఓ వైపు సినిమాల్లో నటిస్తూ ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఏదొక అప్డేట్‌ను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంటుంది. తాజాగా అమ్మడు తన ఇన్‌స్టాలో షేర్ చేసిన ఓ స్టోరీ ఇప్పుడు అందరినీ ఆకర్షించడంతో పాటూ ఎంత సెలబ్రిటీ అయినా రష్మిక ఆలోచనలు, అభిరుచులు మామూలు సాధారణ మనుషుల్లానే ఉన్నాయని తెలియచేసింది.తనకు వర్షం పడినప్పుడు ముందుగా వచ్చే వాసన అంటే చాలా ఇష్టమని రష్మిక ఈ సందర్భంగా తెలిపింది. రష్మిక తానున్న చోట వర్షం పడుతున్న వీడియోను రికార్డు చేసి దాన్నిషేర్ చేస్తూ వర్షాలు తిరిగొచ్చాయి. వర్షాల వల్ల ప్రతీ పనీ నెమ్మదిస్తుందని, అందుకే తనకు వర్షమంటే పెద్దగా ఇష్టముండదని, కానీ వర్షం పడేటప్పుడు వచ్చే మట్టి వాసన ఎంత బావుంటుందో అని, ఆ వాసనను ఫీలవడం ఎంతో గొప్ప అనుభూతి అని రష్మిక తన స్టోరీలో రాసుకొచ్చింది.

# కష్టానికి ప్రతిఫలం జగ్గయ్యపేట కు డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట మే 24 (వార్తప్రభ)** పట్టణం శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసినట్లు పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నందిగామ మధ్యలో డిఫెన్స్ క్లస్టర్ మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రిలు వర్యులు నారా చంద్రబాబునాయుడు కి రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కి, మంత్రి నారా లోకేష్ కి, దీని ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి ఎంపీ కేసినేని చిన్ని కి ధన్యవాదములు తెలియజేసారు.జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాలలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దాని యందు ఇండస్ట్రీస్ నెలకొల్పాలని గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేఖను సమర్పించడం జరిగిందని. ఆ లేక ద్వారా 2015వ సంవత్సరంలో జగ్గయ్యపేటలో చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రభుత్వ భూములను ప్రభుత్వం మొదటిసారిగా సర్వే చేయడం జరిగిందని.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి జగ్గయ్యపేట చుట్టుప్రక్కల వేలాది ఎకరాల భూములు ఉన్నవని గతంలో కూడా దీని మీద ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలని చెబుతూ మరల వారికి లేఖను ఇవ్వడం జరిగినదిని. వారు దానికి స్పందిస్తూ వెంటనే దీన్ని త్వరితగతిన చూడాలని క్రింది స్థాయి అధికారులకు పంపడం జరిగిందన్నారు.అసెంబ్లీ సమావేశాల సమయంలో కూడా ఈ విషయంపై ప్రస్తావించడం జరిగిందని అన్నారు.జగ్గయ్యపేట సర్వేనెంబర్ 93 నందు 498.93 సెంట్లు పరిశ్రమలకు కేటాయించాలని ఇండస్ట్రియల్ మినిస్టర్ వారికి కూడా లేఖను ఇవ్వడం జరిగిందన్నారు.వారు తదుపరి సమాధానం ఇస్తూ ఏపీఐఐసీ నందు ఉన్నటువంటి ల్యాండ్ కోర్టు కేసులో ఉన్నదని తెలుపగా ప్రభుత్వం వారి నుంచి ఆ కోర్టు కేసును పూర్తిగా కొట్టు వేసే విధంగా ఎంపీ కేసినేని శివనా చిన్ని మరియు నేను (శాసనసభ్యులు) ప్రభుత్వం వారితో లాయర్లతో మాట్లాడి 10 సంవత్సరాలుగా ఉన్నటువంటి సమస్యను పరిష్కారం అవ్వడానికి కృషి చేయడం జరిగిందని. జగ్గయ్యపేట ను కచ్చితంగా డిఫెన్స్ క్లస్టర్ తీసుకొస్తానని కేసినేని శివానాద్ చిన్ని ముందే చెప్పి పలుమార్లు ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని స్వయంగా కలిసి వివరించడం మంజూరు చేయించేవరకు కృషి చేయడం జరిగిదని తెలియజేసారు.కొన్ని రోజుల క్రితం జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను ఎంపీ కేసినేని శివనాద్ చిన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తో కలిసి పరిశీలించడం జరిగినదనిడిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయడం ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.జగ్గయ్యపేట అభివృద్ధి లో భాగముగా నా అభ్యర్థనను స్వీకరించి డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు మంజూరు చేసినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మంత్రివర్యులు నారా లోకేష్ కి మరియు దానికి కృషి చేసినటువంటి ఎంపి కేసినేని శివనాద్ చిన్ని కి శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇచ్చే దిశగా పనులు వేగవంతం.

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



**శేరిలింగంపల్లి,మే 24 (వార్తాప్రభ):**డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల శిల్పావ్యాలీ లో రూ. కోటి అరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (300ఎం.ఎం ఆర్.సి.సి ఎన్.పీ 3 క్లాస్ మురుగు లైన్)) డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు పునరావృతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి, డీజీఎం,మేనేజర్,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,సత్యనారాయణ,శిల్పా వ్యాలీ మేనేజంగ్ కమిటీ ప్రెసిడెంట్ సిధార్థ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ స్వాతి రెడ్డి,సెక్రటరీ భవాని,జాయింట్ సెక్రటరీ శివ రెడ్డి,ట్రెజరర్ విజయ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పద్మావతి,రమాకాంత్, సూర్యనారాయణ,గోవర్ధన్ రెడ్డి,అంకమ్మ చౌదరి, శ్రీకర్ రెడ్డి,శివ,విష్ణువర్ధన్,చిరంజీవి,సెంట్రల్ పార్క్ ఫేస్- 2 జనరల్ సెక్రటరీ వేణుగోపాల్,స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి, కృష్ణ మూర్తి,మల్లేష్ యాదవ్,శశాంక్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవస్థానంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన



**మచిలీపట్నం మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా పరాసు పేట ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. పలు భక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేశారు.చిరంజీవి లహరి బృందం నృత్యం భక్తులను ఆకట్టుకు ంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ రావు.

# ఏపీలో జూన్ 1న కానిస్టేబుల్ ఉద్యోగాలకు తుది రాత పరీక్ష



**అమరావతి :మే 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ఏపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు జూన్ 1వ తేదీన తుది రాత పరీక్ష నిర్వహించనున్నట్లు రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. ఉ.10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. కాకినాడ, గుంటూరు, విశాఖ, తిరుపతి, కర్నూలులో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కాగా, ఇవాళ సాయంత్రం 5 గంటలకు http://slprb.ap.gov.in వెబ్సైట్ నుంచి హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

### ఆటోడ్రైవర్లలకు ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు హెచ్చరిక



**ఇబ్రహీంపట్నం, మే 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటోడ్రైవర్ లైసెన్సు, రికార్డులు కలిగి ఉండాలని, యూనిఫాం ధరించాలని సూచించారు. ఆటోలు ఎక్కడబడితే అక్కడ నిలపవద్దన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. మద్యం తాగి ఆటోలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వన్ వేలో ఆటోలు నడపొద్దని, ప్రయాణికులు ఆటోల్లో మర్చిపోయిన వస్తువులు సమీపంలోని పోలీస్ స్టేషన్ లో అందజేయాలని సూచించారు. మైనర్లకు అద్దెకు ఇచ్చే ఆటో యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

# వినికిడి శక్తి యంత్రాలను అందచేసిన తాతయ్య



**జగ్గయ్యపేట మే 24 (వార్తప్రభ)** నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అలింకో వారి సహకారం స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం సౌజన్యంతో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) 5 వినికిడి యంత్రాలను అందజేశారు.కంచర్ల జ్ఞానేశ్వరి మల్కాపురం, భీమవరం గ్రామానికి చెందిన సంగెపు లక్ష్మి నారాయణ, భువనగిరి వెంకటేశ్వర్లు, తాడాలపల్లి వెంకటేశ్వర్లు మరియు జగ్గయ్యపేట కంచెర్ల సునీత లకు శాసన సభ్యులు తాతయ్య వినికిడి యంత్రాలను అందించారు. అనంతరం తాతయ్య మాట్లాడుతూ ఈ వినికిడి యంత్రాలు రావడానికి ఎంతగానో ప్రయత్నం చేసిన అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ను అభినందించారు. దివ్యాంగుడు అయి ఉండి కూడా దివ్యాంగులకు ఎంతగానో సహాయపడుతున్న ఉమామహేశ్వరరావుకి ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుంది అని చెప్పారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ. మా ప్రతి అవసరానికి ఎంతగానో సహకరిస్తున్న తాతయ్య కి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొనె విజయలక్ష్మి , నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కళ్లజోడులు పంపిణీ



**జగ్గయ్యపేట మే 24 (వార్తప్రభ )**జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ సహకారంతో గత వారంలో బండిపాలెం గ్రామంలో కంటి వైద్య శిబిరంలో భాగంగా నేత్ర పరీక్షలు చేయగా కంటిలోపములు ఉన్న 92 మందికి శనివారం జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ద్వారా కళ్లజోడులు అందజేయటమైనది. ఈ గ్రామంలో శుక్లములు, కంటిపొ రలు ఉన్నవారికి త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే ఆపరేషన్ చేయబడునని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెమలి ఎలేశమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీకాంత్, అడుసుమల్లి ప్రభాకర్, కాసర్గడ్డ జనార్ధన్, రవి, యున్నమూరి రమేష్, బొల్లినీడీ అప్పారావు, కాసగడ్డ వెంకటేశ్వర్రావు, అడుసుమల్లి నరసింహారావు, నల్లాని శ్రీనివాసరావు, అన్నాబత్తుల నాగమణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, కొప్పుల రాము, తదితరులు పాల్గొన్నారు

# కరాటే సాధనతో ఆత్మస్థైర్యం



**విజయవాడ పశ్చిమ, మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాఠశాల దశ నుంచి కరాటే సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత కరాటే తరగతుల్లో శిక్షణ పొంది, వివిధ బెల్ట్ గ్రేడ్ లు సాధించిన విద్యార్థులకు బెల్ట్ లు శనివారం అందించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కరాటే సాధన ద్వారా శారీరకంగా చక్కటి ఆరోగ్యం పొందవచ్చని, క్రమశిక్షణ కూడా అలవాటవుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తమ కళాశాల పక్షాన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మానసిక దృఢత్వానికి కరాటే సాధన దోహదం చేస్తుందన్నారు. అనంతరం, విద్యార్థులకు బెల్ట్ లు అందించి, అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, కరాటే శిక్షకురాలు జి.వరలక్ష్మీ దేవి పాల్గొన్నారు.

# మన కోసం మనం ట్రస్ట్ కి టీడీపీ నేత యార్లగడ్డ రూ.20 వేల విరాళం..



చల్లపల్లి/అవనిగడ్డ,మే 24 (వార్తాప్రభ) : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్ట్ కి టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు తనవంతు సాయంగా 20 వేల రూపాయలు విరాళం అందచేశారు. మనుమడు (యార్లగడ్డ శ్రీజ..గుత్తికొండ వంశీకృష్ణ దంపతుల కుమారుడు) జయాన్స్ ఉయ్యాల వేడుక సందర్భంగా విరాళాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే. ప్రసాద్, డాక్టర్ పద్మావతిలకు టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బొబ్బా గోవర్ధన్, ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనకు రూ 20 వేలు విరాళాన్ని అందించిన యార్లగడ్డ శ్రీనివాసరావును స్వచ్ఛ చల్లపల్లి రథసారదులు డాక్టర్ డి.ఆర్ .కె ప్రసాద్ -పద్మావతి దంపతులతో పాటు టిడిపి నేతలు తదితరులు అభినందించారు.

# యోగాంధ్రాను విజయవంతం చేయండి

అమలాపురం,మే 24 (వార్తాప్రభ) : యోగాంధ్ర మాసోత్సవాలను ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని జిల్లాలో ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిషాంతి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు సుమారు 100 మంది మాస్టర్ ట్రైనీలతో రెండు రోజులపాటు 5 విభాగంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. శనివారం (నేడు) ఆదివారం (రేపు) రెండు రోజులపాటు మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు .ప్రతి గ్రామ,వార్డు సచివాలయం పరిధిలో ట్రైనర్లు అందుబాటులో ఉంటారన్నారు.యోగాంధ్ర నిర్వహణ లో కోనసీమ జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు.జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, కళాకారులు, రైతులు, విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, మాజీ సైనికులు, విభిన్న ప్రతిభావంతులు, లాయర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధిహామీ శ్రామికులు, అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, వైద్యులు, మత్స్యకారులు, కాలేజీ విద్యార్థులు,సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు,దేవాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, సెలబ్రిటీలతో రోజువారీగా థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్తో యోగాభ్యసన కార్యక్రమాలు నేటి నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, మండల, డివిజన్, మున్సిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.యోగాంధ్ర మాసోత్సవాల ను పురస్కరించుకొని గ్రామ, వార్డు మండల స్థాయిలో యోగాపై వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పథక సంచాలకులు, ఇన్చార్జి డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు,జిల్లా ఆయుష్ వైద్య అధికారి విజయ్ కుమారి, యోగా ట్రైనర్లు, ఫిజికల్ డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# అహల్యాభాయ్ హొల్కర్ 300 వ జయంతి



నందిగామ,మే 24 (వార్తాప్రభ) : పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో లలితా విష్ణుజ్ఞాన వాహిని మహిళా మండలి ఆధ్వర్యంలోహిందూ దేవాలయ సంరక్షకురాలు పవిత్రమూర్తి అహల్యాబాయ్ హోల్కర్ 300 వ జయంతి నిర్వహించారు.మహిళా మండలి అధ్యక్షులు వెచ్చ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షులు కలి నాగలక్ష్మి మహిళా మండలి సభ్యులు బిజెపి నాయకులు తో కలిసి అహల్యాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, స్వాతంత్రానికి పూర్వం భారతదేశంలో ధ్వంసం చేసి న పలు చారిత్రక క హిందూ దేవాలయాలు సంరక్షణ పునరుద్ధరణకు ఆమె చేసిన సేవలను నాగలక్ష్మి తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం పది రోజులపాటు అహల్యాబాయ్ 3వ జయంతి ఉత్సవాలు నిర్వహించటం అభినందనీయమని, హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ తో పాటు దేవాలయాల సంరక్షణ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అహల్యాబాయ్ దేవాలయాల పునర్నిర్మాణానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముసునూరి కామేశ్వరరావు, జిల్లా నాయకుడు బండారు కేదార్నాథ్ శర్మ, ఓటుకూరు సత్యనారాయణ గుప్తా, ముక్కపాటి నరసింహారావు,లలితా విష్ణు జ్ఞాన వాహిని మహిళా మండలి సభ్యులు,ధార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి గుడివాడ 1 అధ్యక్షుడిగా కోనేటి వెంకటేష్ ఎన్నిక



గుడివాడ,మే 24 (వార్తాప్రభ) : భారతీయ జనతా పార్టీ గుడివాడ 1 మండలం ఎన్నిక, నియామకం, సందర్భంగా ఒకటవ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కోనేటి వెంకటేష్.. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపి నాయకులు కోనేటి వెంకటేష్ ని అభినందించడం జరిగింది. ఈ ఎన్నిక పరిశీలకులుగా ఉన్నిమట్ల కపర్ది వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రాపోతు అర్జున్, సూరే లక్ష్మీనారాయణ, అంగదాల సతీష్, కొత్త కిరణ్ కుమార్, కటకం తిరుపాల్ గుప్తా, కొత్త చలపతిరావు, మాకాని జనార్దన్ రావు, మామిడాల వెంకటరమణ కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, ఫణి కుమార్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాము



గుడివాడ,మే 24 (వార్తాప్రభ) : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ సోదరుల సంక్షేమం, అభ్యున్నతికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మైనార్టీ పెద్దల ఆహ్వానం మేరకు గుడివాడ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల గుల్జా చౌక్ మసీదుకు శనివారం ఎమ్మెల్యే రాము వెళ్లారు. మసీదు ప్రాంగణం పరిశీలించిన ఎమ్మెల్యే రాము, సమస్యలపై మైనార్టీ పెద్దలతో మాట్లాడారు. అనంతరం ఏళ్లుగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మసీద్ కాంప్లెక్స్ లో గల దుకాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. దుకాణ అద్దెదారులు మరియు మసీదు పెద్దలతో మాట్లాడారు. దుకాణదారులు, మైనార్టీ పెద్దల సమస్యలు, అభ్యంతరాలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, మైనార్టీ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాననీ భరోసా ఇచ్చారు. ప్రధానంగా ఆర్థిక లావాదేవీలను పూర్తి అకౌంటు బులిటితో అందరూ కలిసి పారదర్శకంగా నిర్వహించుకోవాలని సూచించారు. 8 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న దుకాణాల సమస్యకు అందరి ఆమోదంతో ఎమ్మెల్యే రాము పరిష్కార మార్గం చూపడంతో మైనార్టీ పెద్దలు మరియు దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, గుడివాడ మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం, జానీ షరీఫ్, నూర్, జహెూర్, రసూల్, సర్తాజ్ పాషా, సయ్యద్ జబిన్, మున్వర్, సర్కార్, మోబిన్, ఫిరోజ్, రఫీ, కరిముల్లా, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ డీఎస్సీ నిర్వహించడం హర్షనీయం : ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

● ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసిన మోడల్ డీఎస్సీకి భారీగా హాజరైన అభ్యర్థులు





అనంతపురం, మే 24 (వార్తాప్రభ) : ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మోడల్ డీఎస్సీ పరీక్షను అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకమైన మెగా డీఎస్సీ 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగుల పాలిట వరంలా మారిందన్నారు. దీనికి అనుసంధానంగా అనంతపురం జిల్లాలోని సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ ఈ మోడల్ డీఎస్సీని ఏర్పాటు చేసి, వచ్చే నెలలో జరిగే డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఒక ధైర్యాన్ని నింపడానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. మొదటిసారి డీఎస్సీ పరీక్షను ఎదుర్కొనేవారికి ఈ మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. ఈ మోడల్ డీఎస్సీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఎంపి శు భాకాంక్షలు తెలిపారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్ మాట్లాడుతూ, నిరుద్యోగుల పాలిట వరం లాంటి మెగా డీఎస్సీ అభ్యర్థుల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మోడల్ డీఎస్సీని నిర్వహించడానికి ఎంతో శ్రమించామన్నారు. అనేక పోటీ పరీక్షలైన డీఎస్సీ, గ్రూప్స్, కానిస్టేబుల్ లాంటి పరీక్షలకు ప్రశ్నాపత్రాలు తయారుచేసిన వంటి ప్రొఫెసర్ మేధావులచే ఈ మోడల్ క్యూస్చన్ పేపర్ ను తీర్చిదిద్ది నట్లు చెప్పారు. అనంతపురం నగరంలోని ఇంటెల్ ఇంజనీరింగ్ కాలేజ్, గుంతకల్ పట్టణంలోని శ్రీశైల భ్రమరాంబిక డిగ్రీ కాలేజ్ నందు రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దాదాపు రెండు వేల మంది మంది పైచిలుకు అభ్యర్థులు ఈ మోడల్ డీఎస్సీలో పాల్గొని జయప్రదం చేసినందుకు రమేష్ ధన్యవాదములు చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయ ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి చాందిని, సహాయ కార్యదర్శి జగ్గా రఘు, శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి శివ ,ట్రెజరర్ రవీంద్ర, ఏఎస్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ఏం.అలీ సాబ్, కే.మహేంద్ర ధోని, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్ కమిటీ సమీక్షా సమావేశం

● స్ట్రీట్ వెండర్స్‌కు ఐ.డి. కార్డులు, సర్టిఫికెట్స్ పంపిణి.. ● 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోత్సవము నిర్వహణ..



గుడివాడ,మే 24 (వార్తాప్రభ) : శనివారం ఉదయం గుడివాడ పురపాలక సంఘం నందు స్ట్రీట్ వెండార్స్ నకు సంబంధించి మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండింగ్ కమిటీ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో అసిస్టెంట్ కమీషనరు పి. శ్రీనివాసరావు, అసిస్టెట్ సిటీ ప్లానర్ వి. యేసుబాబు, సిటీ మిషన్ మేనేజరు కెఈవి బసవేశ్వరరావు, సి.ఐ. కొండపల్లి శ్రీనివాస్, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ ప్రతిమ, వీధి వ్యాపారస్థులు మొదలగువారు పాల్గొన్నారు. ఈ సమావేశములో స్ట్రీట్ వెండర్స్ సర్వే గురించి చర్చించారు. సర్వే అనంతరం, వీరికి ఐ.డి. కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్స్ అందజేయ బడును. వెండింగ్ జోన్స్ గురించి మరియు వీధి వ్యాపారస్తుల సమ స్యలు కూడా చర్చించారు. అట్లాగే జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భముగా ప్రభుత్వము వారు ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోత్సవము నిర్వహించవలసినది. ఈ సందర్భముగా సచివాలయ సెక్రటరీలు పట్టణ ప్రజలు యోగాలో పాల్గొనుటకుగాను ఇంటింటికి వెళ్ళి సర్వేచేయుచున్నారు. ఆసక్తి గల వారు పట్టణములో యోగాలో పాల్గొనుటకుగాను రిజిస్ట్రేషన్లు చేయించుకొనవలసినదిగా కోరడమైనది, అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భముగా విశాఖపట్టణములో పాల్గొనుటకుగాను ఆసక్తిగలవారు కూడా సచివాలయ సెక్రటరీల వద్ద రిజిస్ట్రేషన్లు చేయించుకొనవలసినదిగా కోరారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరడమైనది.

# మంగళగిరిలో మూడు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం

- స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మంగళగిరి టౌన్,మే 24 (వార్తాప్రభ) : మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో రాజీవ్ గృహకల్ప వద్ద గల కమ్యూనిటీ హాలు నందు, ఇందిరా నగర్ కృష్ణబలిజ కమ్యూనిటీ హాలు నందు, మంగళగిరి మండలం కాజా గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సోమ వారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రారంభించారు. అంతకు ముం దు అనురాధకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం ఉన్నతా శయంతో పెట్టిన ఈ కేంద్రం తమలాంటి పేదలకు వరం లాంటిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయని చెప్పారు. మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చు అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని కొనియాడారు. కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 3508 మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేసినట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో అమలు చేసిన స్త్రీశక్తి కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేడు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు చెప్పారు. స్త్రీశక్తి కార్యక్రమంపై వైసీపీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని మహిళలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఏడీ మయూరి, ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శకుంతల, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, బీజేపీ నాయకులు తుళ్ళిమిల్లి రామకృష్ణ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళప్రధాన కార్యదర్శి వాసా పద్మ, పల్లబోతుల శ్రీనివాసరావు, అప్పికట్ల వెంకటరత్నం నాయుడు, కారుమూరు శ్రీనివాసరావు, పల్నాటి నాగేశ్వరరావు, జొన్నాదుల వీరాంజనేయులు, ఉద్దంటి వీరాంజనేయులు, రాయపాటి విజయ్, పందేటి తిరుపతయ్య, అబ్దుల్ కరీం, దానబోయిన రామరాజు, కుక్కమళ్ళ దానియేలు, గోగుల సురేష్ కుమార్, సాంబశివరావు(స్వామి), సింహాద్రి భాస్కర్ రెడ్డి, బుదాటి శ్రీనివాసరావు, సురేష్, సింహాద్రి బేబీ రాణి, ఇండ్ల రజిని, గంజి శివసుధ, పందిరి శ్రీ కన్య, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సినిమాలపై కుట్ర జరుగుతోంది: మంత్రి కందుల దుర్గేశ్ సంచలన ఆరోపణలు

అమరావతి,మే 24 (వార్తాప్రభ) : తెలుగు సినిమా పరిశ్రమలో చోటుచే సుకుంటున్న పరిణామాలపై, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల విడుదల సమయంలో తలెత్తుతున్న వివాదాలపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ వంటి సమస్యలు తెరపైకి రావడం వెనుక కచ్చితంగా కుట్ర కోణం ఉందని ఆయన ఆరోపించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినీ ప్రముఖులు చేతులు కట్టుకుని నిలబడ్డారని, ఇప్పుడు మాత్రం ప్రభుత్వంతో సంబంధం లేదన్నట్లు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పరిశ్రమలో నెలకొన్న సమస్యలపై మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ, “రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా థియేటర్లు లీజుకు వెళ్లిపోయాయి తప్ప, సొంతంగా నడుపుతున్న యజమానులు తక్కువ. పదేళ్ల క్రితం ఏర్పడిన ఈ వ్యవస్థ వల్ల ఇబ్బందులు వస్తున్నాయా? ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారి సినిమా విడుదల సమయంలోనే ఇలాంటి పరిస్థితి ఎందుకు ఉత్పన్నమవుతోందనేది మా ప్రశ్న,” అని అన్నారు.

# రాత్రులు చోరీలు చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసిన పోలీసులు

● ముఠా సభ్యుల చోరీల వివరాలు వెల్లడించిన గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్..



గుడివాడ,మే 24 (వార్తాప్రభ) : పగలు కొత్తిమీర కరేపాకు అమ్ముతూ.. రాత్రుళ్ళు చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు ముఠా సభ్యులను గుడివాడ సబ్ డివిజన్ పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. పమిడిముక్కల, కూచిపూడి పోలీసుల సంయుక్త ఆపరేషన్లో ముఠా సభ్యులను పట్టుకున్నారు. వారి వద్ద 3 లక్షలు విలువైన 26 గ్రాములు బంగారం.. 562 గ్రాముల వెండి, 3500 నగదు, రెండు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలియజేశారు. ముఠా సభ్యులపై జిల్లా లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని, నిందితుల్లో ఒకరు మైనర్ కావడం విశేషమన్నారు. పగలు కొత్తిమీర కరివేపాకు అమ్ముతున్నట్లు ఊర్లలో తిరుగుతూ, తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిళ్ళు చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ తెలియజేశారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి.. కొనకళ్ళ సీతయ్య

గుడివాడ,మే 24 (వార్తాప్రభ) : శనివారం ముదినేపల్లి మండలం గురజ గ్రామ నివాసి టాటా సత్యనారాయణ (60 సం॥) యాక్సిడెంట్ వల్ల కాలు విరిగినది వెంటనే ఆర్ కె హాస్పిటల్ హాస్పిటల్లో జాయిన్ చేసినారు. ఆపరేషన్ చేయాలి ఒపాజిటివ్ రక్తము కావాలని డాక్టరు చెప్పినారు. మూడు రోజులు ఎక్కడ దొరక ఇబ్బంది పడి నాకు ఫోన్ చేసి వివరము చెప్పారు వెంటనే మా ట్రస్టు సభ్యుడు దేసు శ్రీనివాసరావు కుమారుడు దేసుసూర్య వెళ్ళి రక్త దానము చేసినారు రేపు ఆపరేషన్ చేస్తారు ఏ ఇబ్బంది లేదు సకాలంలో రక్తదానము చేసిన సూర్యని పేషంటు కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త దానము చేయండి ప్రాణాలు కాపాడండి తల్లి జన్మనిస్తే రక్తదాత జన్మ పునజన్మ ఇస్తారు రక్తదానము ఇవ్వాలని వారు మీ అడ్రసు సెల్ నెంబర్ 93 46 33 49 54 నెంబరుకు తెలియజేయాలనీ కోరారు.

# 40 వేల మంది ప్రతినిధులకు 'సీమ' రుచుల వంటకాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు.కడపలో నిర్వహించే మహానాడులో 23 వేల మంది ప్రతినిధులు పాల్గొంటారు. వారందరికీ ఉదయం అల్పాహారంలో టీ, కాఫీ తో పాటు ఎనిమిది రకాల రుచులతో వడ్డించనున్నారు. మధ్యాహ్నం 22 రకాల వంటకాలతో భోజనాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

**ఏర్పాట్లపై సమీక్ష..** రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేసిన భోజనాలు కమిటీ కడపలో శనివారం భేటీ అయింది. మహానాడుకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకు వడ్డించాల్సిన ఆహార పదార్థాలు, ప్రతినిధుల ప్రాంగణంలో ఫుడ్ కోర్టులు ఎన్ని ఏర్పాటు చేయాలని అంశాలపై చర్చించారు. ఈ కమిటీలో సభ్యుడిగా ఉన్న నెల్లూరు జిల్లా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి “వార్తా ప్రభ” తో మాట్లాడారు.ప్రతినిధులకు శాఖాహార వంటకాలు వడ్డించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేంద్ర పార్టీ కార్యాలయం దీనిని పర్యవేక్షిస్తోంది” అని గిరిధర్ రెడ్డి చెప్పారు. ఈరోజు రాత్రికి ఈ అంశంలో క్లారిటీ వస్తుంది అని ఆయన తెలిపారు. క్యాటరింగ్ విజయవాడ ప్రాంతానికి చెందిన వారికి అప్పగించే అవకాశం ఉంది. మహానాడు ప్రాంగణంలో అల్పాహారం, భోజన వసతి కల్పించడానికి సుమారు ఆరు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. ప్రతినిధులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న సమయంలోనే నాయకులకు టోకెన్లు జారీ చేస్తారు. ఆ టోకెన్లతో నచ్చిన ఫుడ్ కోర్టులో కోరిన ఆహార పదార్థాలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.అల్పాహారంలో వంటకాలురాయలసీమలో తిరుపతి తర్వాత కడపలో మొదటిసారి టిడిపి మహానాడు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర వంటకాలతో పాటు రాయలసీమ రుచులతో వంటకాలు వడ్డించనున్నారు.కడపలో ఈనెల 27వ తేదీ ప్రారంభమయ్యే టిడిపి మహానాడుకు 40 వేల మంది ప్రతినిధులకు హాజరయ్యే వారికి అల్పాహారం, భోజన వసతి కల్పించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఉదయం అల్పాహారం : కడప మహానాడులో ప్రతినిధులకు ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, వడ, పొంగల్, విభిన్న రకాల చట్నీలు, సాంబార్, కారప్పొడి, నెయ్యి వడ్డించనున్నారు. ఆ తర్వాత టీ, కాఫీ కూడా అందించడానికి ఏర్పాటు చేయనున్నారు.

**మధ్యాహ్న భోజనం:** కాజు బర్ఫీ, మిరపకాయ బజ్జి, బగారా రైస్, కొబ్బరి అన్నం లేదా వెజ్ పులావ్, పుల్కా లేదా చపాతి, సొరకాయ పప్పు, చెట్ని, కారంపొడి, తెల్లా అన్నం,కూరలు: భోజనం లోకి జీడిపప్పుతో కలిపిన టమాట ములక్కాయ, అప్పడాలు, గుత్తి వంకాయ, ఉలవచారు, రసం, పెరుగు, కేక్, కూల్ డ్రింక్ తో పాటు పాన్ (తాంబూలం) అందుబాటులో ఉంచనున్నారు. మధ్యాహ్నం భోజనంలో కాజు చికెన్ కర్రీ, ఎగ్ మసాలా తో కూడిన 22 రకాల వంటకాలు వడ్డించరున్నారు. టిడిపి ఎన్నారై సెల్ జర్మనీ విభాగం ఈ ఏర్పాటును పర్యావేక్షిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకుల ద్వారా తెలిసింది. గతంలో శాఖాహారానికి పరిమితమైన వంటకాలలో రెండు నాన్ వెజ్ పదార్థాలను కూడా చేర్చింది. కడపలో జరిగే మహానాడులో కూడా మెనూ మార్పు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. విజయవాడ నుంచి క్యాటరింగ్?కడపలో నిర్వహించే మహానాడుకు కూడా విజయవాడకు చెందిన ప్రముఖ క్యాటరింగ్ అండ్ ఈవెంట్ ప్రతినిధికే కాంట్రాక్టు అప్పగించినట్లు తెలుస్తోంది.2023 రాజమండ్రిలో నిర్వహించిన టిడిపి మహానాడుకు అంబికా కేటరింగ్ ప్రతినిధులకు ఈ బాధ్యతలు అప్పగించారు. అప్పట్లో 50 వేల మందికి రుచికరమైన, నోరు గురించే వంటకాలను వడ్డించారు. మహానాడుకు హాజరైన ప్రతినిధులు, పోలీస్ శాఖతోపాటు వివిధ విభాగాల సిబ్బంది, వాలంటీర్లకు కూడా ఆహార పదార్థాలను తయారు చేయడానికి 1500 మంది వంటవాళ్లు పనిచేశారు. వారంతా 2 వంటకాలను నిధుల కోసం సిద్ధం చేశారు. మహాసభలో శనివారం కావడంతో అల్పాహారంలో ఇడ్లీ, పొంగల్, టమాటా బాత్, కొబ్బరి చట్నీ, అల్లం చట్నీ, సాంబార్, మైసూర్ బజ్జీ, వడ, పునుగులు వడ్డించారు. ఇవన్నీ ఆ ప్రాంతానికి సంబంధించిన వంటకాలు. ఫుడ్ కోర్టుల వద్ద 10 లక్షల వాటర్ బాటిళ్లు, మరో 10 లక్షలు వాటర్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచారు. మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు వెజ్ బిర్యానీ, బెండకాయ, గుత్తి వంకాయ, బెండకాయ ఫ్రై, టమాటా మనక్కాడ, మామిడికాయ పప్పు, దొండకాయ ఫ్రై, బంగాళాదుంప, కుర్మా, మిక్స్ వెజిటబుల్ కర్రీ, మామిడి ఆవకాయ, దోస ఆవకాయ, సాంబార్, మజ్జిగ పులుసు, పెరుగు, కాకినాడ కాజా, తాపేశ్వరం గొట్టం కాజా, యాపిల్ హల్వా, జిలేబి కూడా వడ్డించడానికి రాజమండ్రి నుంచి కీలకంగా వ్యవహరించిన టిడిపి సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పర్యవేక్షించారు.2016లో తిరుపతిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడులో వంటకాలు వడ్డించారు.

# దాన గుణం లేని జ్ఞానం, ధనం వ్యర్థం..

## బిబిఏలో రెడ్‌క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంటును ప్రారంభించిన జిల్లా జడ్జి శ్రీ గోపి





**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** నగరంలోని బెజవాడ బార్ అసోసియేషన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఏర్పాటు చేయబడిన ఆర్.ఓ. వాటర్ ప్లాంటును శనివారం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ గుట్టల గోపి ప్రారంభించించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ "జ్ఞానధన గుణహీన మైన ధన మేల". దాన గుణం చాలా గొప్పదని, జ్ఞానాన్ని ఇతరులకు పంచకపోతే జ్ఞాన హీనుడని, అలాగే ధనం కూడా దానం చేయకపోతే ఎందుకు పనికిరాకుండా పోతుందన్నారు. దాన గుణం ఉన్న ప్రపంచంలోనే సేవా కార్యక్రమాలు చేసే రెడ్‌క్రాస్ సంస్థ బెజవాడ బార్ అసోసియేషన్‌లో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.మనలోని లోపాలను మనమే ఒప్పుకోకపోతే మనమీదే సమాజం విశ్వాసం కోల్పోతోదుంట. తనలో లోపం ఏమిటంటే తనకు తెలిసిన విషయాన్ని పూర్తిగా చెప్పలనేదే తన లోపమని అనుకుంటా.. ఎందుకంటే తాను చెప్పాలనుకునేది చెప్పాలనుకుంటా.. కాని కొన్ని సందర్భాలలో చెప్పాల్సి ఉంటుంది, కొన్ని సందర్భాలలో చెప్పకూడదని అది తెలిసిన వాడిని కాబట్టి అలా చెప్పకూడదని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. అయితే లోపాలను గమనించి బయటకు వెళ్లినవాడు బలవంతుడవుతాడు. ఇతరుల గొప్పదనాన్ని ఒప్పుకున్న వాడు వీరుడవుతాడు. మనలో లోపాలను గుర్తించినట్లయితే అవతల బలవంతుడిని గెలిచే ప్రయత్నం చేస్తాం. అవతల వాడి గొప్పతనాన్ని ఒప్పుకుంటే అతనిని గెలిచి వీరుడవుతామని అన్నారు. తాను ఈ రోజు నగరానికి రాగానే శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నానని, ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. తాను విశాఖపట్నంలో మేజిస్ట్రేట్ నుండి జిల్లా జడ్జి పదవి వరకు ఎన్ని కేడర్‌లు ఉన్నాయో అన్ని కేడర్‌లలో విశాఖపట్నంలోనే చేశానన్నారు. తాను విజయవాడ బార్ అసోసియేషన్‌కు వస్తానా? కృష్ణా జిల్లా జడ్జిగా మచిలీపట్నంలో అవకాశం వస్తుందా అనే సందేహం నాలో ఉందని, కాని అమ్మవారి దయతోనో, ఎవరి బలంగా కోరుకున్నారో తెలియదు కాని, కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నాకు హైకోర్టు వారు దయతో పోస్టింగ్ ఇచ్చారని, అందువలన బెజవాడ బార్ అసోసియేషన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాగలిగానన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ గొప్పతనాన్ని తాను తెలుసుకున్నానని, బార్ అసోసియేషన్ నుండి ఎందరో పెద్దలు పెద్ద పదవులకు వెళ్లిన వారున్నారన్నారు. పేరు పేరున వారి పేర్లు నేను చెప్పలేను కాని మీ అందరికీ తెలుసు. ఈ రోజు నాకున్న కొద్దిపాటి జ్ఞానాన్ని మీతో పంచుకోవాలనుకోవడం సంతోషంగా ఉంది. అయితే పంచే గుణమే పోతే ప్రపంచమే శూన్యం. ఏ విషయాలనైనా పంచుకోవాలి. విషాదాలను పంచుకుంటే బాధ తగ్గుతుంది. ఆనందాన్ని పంచుకుంటే సంతోషం మరింత రెట్టింపు అవుతుంది. ఇది ఆనంద సమయం. ప్రపంచంలోనే ఒక గొప్ప సొసైటీ బెజవాడ బార్‌లో ఆర్.ఓ. ప్లాంటును ఏర్పాటు చేసి మంచినీటిని దానం చేయడం చాలా పెద్ద కార్యక్రమం. ఈ బార్‌లో పెద్ద పెద్ద న్యాయవాదులు ఉన్నారని తెలుసుకున్నా.. కాని వారు నాకు వ్యక్తిగతంగా తెలియదు. రానున్న కాలంలో మీ అందరి సహకారంతో జిల్లాను, జ్యుడీషియల్‌లోను పెద్దలు ఆశించిన విధంగా బార్ అసోసియేషన్ అభివృద్ధికి, బార్ సభ్యులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపి ఛైర్మన్ శ్రీ వై.డి. రామారావు మాట్లాడుతూ..** బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.కె. బాషా నేతృత్వంలో గవర్నింగ్ బాడీ సభ్యులు తమను కలిసి బెజవాడ బార్ అసోసియేషన్‌లో తాగు నీటి సమస్యపై వివరించి ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారని, దానిని త్వరగా తమ సొసైటీ ద్వారా ఏర్పాటు చేశామని, దానిని ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపీ గారితో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఒక మానవత సేవా సొసైటీ. ఈ రెడ్ క్రాస్ సొసైటీ దేశం మొత్తంలో వంద బ్లడ్ బ్యాంకులు కలిగి ఉంటే ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే 20 బ్లడ్ బ్యాంకులు ఉండటం విశేషం అన్నారు. గత సంవత్సరంలో లక్ష యూనిట్ల బ్లడ్‌ని ప్రజలకు అందజేశామని, కేవలం ఒక తలసేమియా వ్యాధి గ్రస్తులకు 5,200 యూనిట్లు బ్లడ్‌ని సరఫరా చేయడం జరిగిందన్నారు. అలాగే కోవిడ్ పరిస్థితుల్లో గాని, ఇతర విపత్తులు ఏర్పడిన పరిస్థితులలో గాని, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే ప్రదేశాల మధ్యకు వెళ్ళగలిగి సహాయం అందించగల ఏకైక సొసైటీ రెడ్ క్రాస్ సొసైటీ అని ఆయన అన్నారు. బార్ అసోసియేషన్ తలపెట్టిన ఈ సేవా కార్యక్రమంలో తాము కూడా పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ కుమార్ గారు మాట్లాడుతూ..** తాను ఈ సొసైటీకి కృష్ణా జిల్లా కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు బాలసదన్‌కు వచ్చినప్పుడు బెజవాడ బార్ అసోసియేషన్‌కు వచ్చినప్పుడు ఈ నీటి సమస్యపై తనకు చెప్పారని అప్పుడు తనకు వీలుకలుగలేదని, ఇప్పుడు స్టేట్ కోఆర్డినేటర్, డైరెక్టర్‌గా ఉన్నందున సమస్యను పరిష్కరించేందుకు వీలుకలిగిందని అన్నారు. దీనిని బాల సదన్ పిల్లలు కూడా ఉపయోగించుకునేందుకు వీలుగా బార్ బయట కూడా నీటి సరఫరా జరిగేందుకు వీలుగా వాటర్ ప్లాంట్‌ను వెయ్యి లీటర్ల స్టీల్ ట్యాంక్, సింటెక్స్ ట్యాంకుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాటర్ ట్యాంక్‌ను రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ఏర్పాటు చేయడం జరిగిందని, కాని దాని పూర్తి మెయింటెనెన్స్ మాత్రం బార్ అసోసియేషన్ నిర్వహిస్తోందన్నారు. ఈ సేవా కార్యక్రమం నిరభ్యంతరంగా నిరంతరం కొనసాగుతుందని, ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు వల్ల కక్షిదారులకు, ప్రజలకు ఎంతో ఉపయోగకరిస్తుందని ఆశిస్తున్నానన్నారు.

**బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్, ఏపి బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీ సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..** బార్ అసోసియేషన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. కానీ ఈ మినరల్ వాటర్‌లో మినరల్స్ అన్నీ పోతున్నాయని, వాటిని తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. కావున ఆ సమస్యలు రాకుండా మినరల్ వాటర్‌లో మినరల్స్‌ను మరల చేర్చేందుకు ఉన్న పరికరాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ.కె. బాషా మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో సమస్యలు ఎన్నో ఉండేవని, కోర్టులకు కొత్త భవనం నిర్మించాక కొన్ని సమస్యలు తొలిగాయన్నారు. గతంలో బార్ అసోసియేషన్‌కి తాగు నీటిని ఏపి బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ శ్రీ చలసాని అజయ్ కుమార్ గారు మినరల్ వాటర్ బాటిల్స్‌ను పంపించేవారన్నారు. వారికి కొద్దిగా భారం తగ్గిస్తూ ఈ ఆర్.ఓ. ప్లాంట్‌ను రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తొలుత కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి, విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీ ఎ. సత్యానంద్, డిసిపి శ్రీమతి సరితలు జ్యోతి ప్రజ్వలన చేయగా, న్యాయవాది రామ్‌ప్రసాద్ భక్తి గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం న్యాయమూర్తుల చేతుల మీదుగు ఎస్‌ఎస్‌సిలో అత్యధిక మార్కులు సాధించిన న్యాయవాదుల పిల్లలకు బహుమతులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందించారు. తరువాత జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపిని, రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ ఛైర్మన్ రామారావు, డైరెక్టర్ కుమార్‌లను బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు శాలువాలు కప్పి, పుష్పాలతో ఘనంగా సత్కరించి వె-ంమొంటోను అందజేశారు. పిమ్మట శాస్త్రీయ సంగీతం శిక్షణ అకాడమీ డైరెక్టర్ శ్రీమతి శేషకుమారి, సంగీత శిక్షణ టీచర్‌ను, న్యాయవాది రామ్‌ప్రసాద్‌ను బార్ అసోసియేషన్ శాలువాలతో ఘనంగా సత్కరించింది. బార్ అసోసియేషన్‌లో సీనియర్ న్యాయవాది అయి, తొలిసారిగా బార్ అసోసియేషన్ నుండి విజయకృష్ణా సూపర్ బజార్ ఛైర్మన్‌గా ఎన్నికైన శ్రీ వి. సురేష్‌ను బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర డిసిపి సరిత, బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ కార్యదర్శి కె.వి. రంగారావు, ట్రెజరర్ ముద్దాడ సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ జి. వరలక్ష్మి, మహిళ సెక్రటరీ అనురాధ, సీనియర్ న్యాయవాది గురినాథంతో పాటు బార్ సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలి

- ప్రజలకు యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి
- జర్నలిస్టుల థీమ్ యోగాకు విశేష స్పందన
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ, మే 24 (వార్తాప్రభ) :** వినూత్న కథనాలు, సంచలన వార్తలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పాత్రికేయులకు నిత్యనూతన ఆలోచనా శక్తిని అందించే యోగాను జీవనమార్గంగా పాత్రికేయులు ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద కలెక్టర్ లక్ష్మీశ థీమ్ ఆధారిత యోగాభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాసోత్సవాల నాలుగోరోజు, థీమ్ యోగా మొదటి రోజున కలెక్టర్ లక్ష్మీశ జర్నలిస్టులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తిగత జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, డెడ్‌లైన్ల ఒత్తిడి వాతావరణంలో పనిచేయాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని అందించే పాత్రికేయులు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని. ఇదేవిధంగా జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా ఈ నెల 24, 25వ తేదీల్లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలను ప్రజలకు గొంతుగా.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ప్రారంభించామని.. మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హోంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల ప్రజాభాగస్వామ్యంతో జూన్ 20 వరకు నిర్వహిస్తామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని వివరించారు.

**మన ఘన వారసత్వ సంపద యోగా:** యోగా భారతీయ ఘన వారసత్వ సంపద అని.. నేడు యోగాను 70కు పైగా దేశాల్లో ఆచరిస్తున్నారని, ఇంతటి విశిష్టత కలిగిన యోగాపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించి, యోగాలో ప్రవేశించి ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేలా మీడియా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ కోరారు. యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వ్యక్తిగత, గ్రూపు కేటగిరీల్లో ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, యోగా పెయింటింగ్, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, వీటిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, యోగా ట్రైనర్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షునిగా విద్యాసాగర్ ఎన్నిక లాంఛప్రాయమే

- ఈ నెల 31న పదవీ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం
- ఎన్‌జీవో జిల్లా నేతలు డీఎస్‌ఎన్ రెడ్డి, పి.రమేష్




**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలు మేరకు ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర సంఘానికి అధ్యక్షునిగా ఎ.విద్యాసాగర్ ఎన్నిక లాంఛనప్రాయమేనని, ఈ నెల 31న ఆయన పదవీ స్వీకార కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్‌లు తెలిపారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ నగరశాఖల కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హోమ్ నందు జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.సత్యానారాయణరెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్‌జీవో సంఘానికి అధ్యక్షునిగా పనిచేస్తున్న కేవీ శివారెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నికకావడం లాంఛనప్రాయమేనన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక జిల్లాల కార్యవర్గాలు విద్యాసాగర్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవాలని తీర్మానాలు చేశాయన్నారు. ఈ నేపథ్యంలో 31వ తేదీన రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించి కోఆప్షన్ పద్ధతిలో విద్యాసాగర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోనున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పోరాట పటిమగలిగిన ఏకైక నాయకుడు విద్యాసాగర్ అని, ఆయన రాష్ట్ర సంఘ పగ్గాలు చేపట్టాలని ప్రతి ఉద్యోగీ ఆసక్తితో ఎంతోకాలంగా ఎదురుచూస్తురాన్నారు. ఆయన సారథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తీరుతాయని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డిమాండ్లు నెరవేరతాయని ఉద్యోగులు ప్రగాఢంగా నమ్ముతున్నారన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం కూడా ఆయనకు మద్దతు తెలుపుతూ తీర్మానించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ ఈ నెల 31న ఉదయం విద్యాసాగర్ అధ్యక్షునిగా ఎన్నికకాబడిన అనంతరం విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో పదవీ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీ ఎన్‌జీవో సంఘ నాయకులు తరలిరానున్నారన్నారు. కార్యక్రమానికి వచ్చే ఉద్యోగులకు వసతి, భోజన ఏర్పాట్లు చేయాల్సి ఉందని, వేదిక ప్రాంగణం వద్ద ఆహూతులకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళికతో పూర్తిచేసేందుకు కృషిచేద్దామన్నారు. గతంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జిల్లా నగర శాఖ కార్యవర్గానికి ఎంతో అనుభవముందన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమ నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సంఘ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేద్దామని రమేష్ తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీవీ ప్రసాద్, బి.సతీష్ కుమార్, బీవీ రమణ, వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, సీహెచ్ దిలీప్ కుమార్, బి.నాగేంద్ర, డి.విశ్వనాథ్, కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, పి.రాజశేఖర్, ఎస్‌కే నజీరుద్దీన్, డీఎస్‌ఎన్ శ్రీనివాస్, సీహెచ్ మధుసూధనరావు, షేక్ ఖాసిం సాహిబ్, ఎం.శ్రీనివాసరావు, పి.విద్యాసాగర్, కె.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు పెన్నిది.. సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే రాము

**15 బాధిత కుటుంబాలకు రూ.8 లక్షల 49వేల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..**



**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :** సీఎం రిలీఫ్ ఫండ్ నిధి.. కష్టాల్లో ఉన్న పేదలకు పెన్నిధి వంటిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 15బాధిత కుటుంబాలకు, 8లక్షల, 49వేల, 063 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాము శనివారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది చివరి లో నియోజకవర్గ పరిధిలోని బాధ్యత కుటుంబాలకు కోటిన్నర సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. కష్టమైనా అభివృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, పెద్దు వీరభద్రరావు, కొడాలి రామరాజు, చేకూరు జగన్ మోహన్ రావు, పంద్రాజు సాంబయ్య, వసంతవాడ దుర్గారావు, దాసు శ్యాంప్రసాద్, అల్లాడ శ్రీనివాసరావు, కైలే సుబ్బారావు, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పచారీ సరుకులు పంపిణి..



**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ లైఫ్ పెట్రోన్ సినీయర్ సభ్యులు బత్తిన సత్యానారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కరుణ పీఠం వృద్ధాశ్రమ వృద్ధులకు నెలవారి పచారి సరకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణి చేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వాకర్స్ 204 జిల్లా గవర్నర్ ఎలక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు గత 8 సం. ల నుండి ఈ విదంగా ప్రతి నెలా గుడివాడ లోని వృద్ధాశ్రమాలకు మెయింటెన్స్ నిర్వహించి వృద్ధులకు దాత బత్తిన సత్యన్నారాయణ తమవంతు భాద్యతగా నిర్వహించడం, మాక్లబ్ సభ్యులు వారి వివాహ, జన్మదిన కార్యక్ర మాలు ఈ వృద్ధులతో జరుపుకోవడం వీరిలో ఆనందాన్ని చూడటం సంతోషం అన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కోన రామారావు, కోశాధికారి తమ్మినేని రామమోహన్, బొప్పన కుటుంబ రావు, బొగ్గవరపు తిరపతయ్య, లింగం చిట్టిబాబు, కూరాకుల శ్రీవిష్ణు, పొన్నూరు సత్యన్నారాయణ, మున్నాలూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188